అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :198 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 21 - జనవరి - 2026

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు: హైకోర్టు కీలక ఆదేశాలు



వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు

వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు

వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల మిగతా..2లో

## మీడియాకు పాకిస్థాన్ ఫోబియా ఉందన్న ఫరూక్ అబ్దుల్లా



పొరుగు దేశాలను మార్చలేమని వాజపేయి చేసిన వ్యాఖ్యల ప్రస్తావన

దేశం కోసం తాము బుల్లెట్లను ఎదుర్కొందన్న ఫరూక్ అబ్దుల్లా

ఢిల్లీ : మీడియాకు పాకిస్థాన్ ఫోబియా ఉందని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పొరుగు దేశాలను మార్చలేమని గతంలో మాజీ ప్రధాని వాజపేయి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారతదేశం కోసం తాము గతంలో బుల్లెట్లను ఎదుర్కొన్నామని ఫరూక్ అబ్దుల్లా మీడియాతో అన్నారు. అవసరమైతే దేశం కోసం మళ్ళీ బుల్లెట్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీలు జమ్ము కశ్మీర్‌లో రాళ్ల దాడులు, ఉగ్రవాదాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని బీజేపీ చేసిన ఆరోపణలను ఫరూక్ అబ్దుల్లా ఖండించారు. మిగతా..2లో

## హరీశ్‌రావును చూస్తే రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోంది



- సుప్రీంకోర్టు చెప్పినా.. రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడమేంటని మండిపడ్డారు.
- రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## దావోస్‌లో తెలంగాణ తొలి విజయం..

## ‘ఫ్యూచర్ సిటీ’లో భాగస్వామి కానున్న UAE

- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వేదికగా జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ తొలి విజయం సాధించింది.
- దావోస్‌లో తెలంగాణ తొలి విజయం.. ‘ఫ్యూచర్ సిటీ’లో భాగస్వామి కానున్న



హైదరాబాద్: : స్విట్జర్లాండ్‌లోని దావోస్ లో వేదికగా జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ తొలి విజయం సాధించింది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి బృందం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి హెచ్‌ఈ అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న ‘భారత్ ఫ్యూచర్ సిటీ’ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి యూఏఈ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ భేటీలో సీఎం రేవంత్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సమీపంలో నిర్మించనున్న ‘ఫోర్త్ సిటీ’ ప్రాజెక్టును వివరంగా వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా రూపొందుతున్న మిగతా..2లో

## హరీశ్ రావు విచారణ.. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత

- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన వెళ్లిన ఎమ్మెల్యేలు
- పోలీసులకు వ్యతిరేకంగా బీఆరస్ శ్రేణుల నినాదాలు
- పోలీసులు, బీఆరస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట



హైదరాబాద్ : బీఆరుస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సిట్ విచారణ నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావుకు నోటీసులు జారీ చేయడం కక్షపూరిత చర్య అని, రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ కావాలనే విచారణ పేరుతో వేధిస్తోందని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్?లు తెలంగాణ భవన్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. మిగతా..2లో

## 200 శాతం టారిఫ్‌లు విధిస్తాం.. ఫ్రాన్స్ కు ట్రంప్?



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకింగ్ ప్రకటన చేశారు.
- 200 శాతం టారిఫ్ లు విధిస్తాం.. ఫ్రాన్స్ కు ట్రంప్ బెదిరింపులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకింగ్? ప్రకటన చేశారు. ఫ్రాన్స్‌పై భారీగా సుంకాలు విధిస్తానని బెదిరింపులకు దిగారు. గాజా పునర్నిర్మాణం కోసం ఆయన ప్రతిపాదించిన ‘బోర్డ్ ఆఫ్ పీస్’లో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించిన విషయం తెలిసిందే. దీనిపై ఆగ్రహంతో ఉన్న ట్రంప్?..

## కేరళలో అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం

## ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం

- మంగళవారం ప్రారంభమైన కేరళ అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను గవర్నర్ చదవలేదన్న పినరయి



### ముఖ్యమైన అంశాలను విస్మరించారు!

ఢిల్లీ : కేరళలో మంగళవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను చదవలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అర్లేకర్ సభ నుంచి నిష్క్రమించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రసంగంలో 12వ పేరా నుంచి 15 పేరా వరకు చదవలేదని స్పీకర్ కు వెల్లడించారు. గవర్నర్ చేసిన పని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

ప్రసంగం అనంతరం గవర్నర్ సభనుంచి వెళ్లిపోయిన తర్వాత ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగించని పేరాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కొన్ని ముఖ్యమైన అంశాలున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభం, పెండింగ్ బిల్లులు వంటి అంశాలను గవర్నర్ విస్మరించినట్లు తెలిపారు. 12వ పేరాలో సమాఖ్య విధానం, కేంద్రం తీసుకుంటున్న చర్యల గురించి, 15వ పేరాలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వంటి విషయాలున్నట్లు ఆయన చెప్పారు. అయితే, వాటి గురించి గవర్నర్ ప్రసంగించకపోవడం మిగతా..2లో

## జాతీయ భద్రతకు పెను ముప్పుగా

## అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైటు

- అక్రమ వలసలు, అర్బన్ నక్సలైట్ల గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అక్రమ వలసదారులకు రక్షణ కల్పిస్తున్నాయని విమర్శలు



ఢిల్లీ : అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైట్లు జాతీయ భద్రతకు పెను ముప్పు అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన వారిని గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపాలని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో మోదీ ప్రసంగించారు. ఈ క్రమంలో అర్బన్ నక్సలైట్లు, ఓటు బ్యాంకు రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అర్బన్ నక్సలైట్లు, జనాభా అసమతుల్యత కూడా దేశం ముందున్న ముఖ్యమైన సవాళ్లని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచానికి తామే అధిపతులమని భావించే కొన్ని సంపన్న, శక్తివంతమైన దేశాలు కూడా మిగతా..2లో

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం.. వైసీపీ ఫేక్ ప్రచారంపై ఏపీ ప్రభుత్వం ఫైర్..




- దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావించింది.
- ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో వైసీపీ దుష్ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది..

## ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో

## చేతులు కలిపిన యూఏఈ

- రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందాన్ని కలిసిన యూఏఈ మంత్రి
- ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడానికి టాస్క్?ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న మంత్రి
- తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాన్ని వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో..

హైదరాబాద్ : భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణతో భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలిపింది. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్ బిన్ తౌక్ ఆల్ మర్రీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ‘తెలంగాణ రైజింగ్’ బృందాన్ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మర్రీ మాట్లాడుతూ, తెలంగాణతో కలిసి పనిచేయడానికి సంతోషంగా ఉన్నామని అన్నారు. ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి రెండు ప్రభుత్వాలు అధికారులతో ఒక ఉమ్మడి టాస్క్?ఫోర్స్?ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినిధి బృందం భారత్ ఫ్యూచర్ సిటీలో సహకారానికి గల అవకాశాలపై చర్చించింది. తెలంగాణ రైజింగ్-2047 విజన్?ను యూఏఈ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే..



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతిలోని సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
- గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతి, అమలు వివరాలపై ప్రధానంగా చర్చించారు.

మొదటి పేజి తరువాయి

## ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపిన యూఏఈ

నిలపడమే తమ లక్ష్యమని తెలిపారు. దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్?ఫీల్డ్ స్మార్ట్ సిటీగా 30,000 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. విద్య, ఆరోగ్యం, ఏఐ, పరిశ్రమలు, నివాసాలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్?లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మారుబేని, సెమ్?కార్ప్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం చేతులు కలిపాయని అన్నారు. ఫ్యూచర్ సిటీలో జూను స్థాపించడం కోసం రిలయన్స్ గ్రూప్ వంతారాతో అవగాహన ఒప్పందం కుదిరిందని ముఖ్యమంత్రి వివరించారు.

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే..

అమరావతి, జనవరి 20: గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్‌లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బుదితి రాజశేఖర్, కృష్ణ బాబు సహా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలెప్మెంట్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రతకు పెను ముప్పుగా అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైటు

అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాయని, వారి చర్యలను ఎవరూ ప్రశ్నించడం లేదని మోదీ అన్నారు. " ప్రపంచంలో ఏ దేశం అక్రమ వలసదారులను అంగీకరించదు. అక్రమ వలసదారుల్ని గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపడం అవసరం. దేశ ప్రజలకు, పేదలకు దక్కాల్సిన సౌకర్యాలను దోచుకోవడానికి భారత్ ఎప్పటికీ అక్రమ వలసదారులను అనుమతించదు." అని మోదీ పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అక్రమ వలసదారులకు రక్షణ కల్పిస్తున్నాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. మనం వారి ముసుగు తొలగించి ప్రజల ముందు నిజ స్వరూపాన్ని బట్టబయలు చేయాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న మరొక ప్రధాన సవాల్ అర్బన్ నక్సలైట్ల అని, వారు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రాభవాన్ని విస్తరిస్తున్నారని మోదీ చెప్పుకొచ్చారు. తన గురించి, తమ ప్రభుత్వం గురించి అప్పుడప్పుడు సానుకూలంగా మాట్లాడే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. "ఏడాదికి ఒకటి రెండుసార్లు మోదీ గురించి సానుకూలంగా ట్వీట్ చేసినా, టీవీలో పాజిటివ్‌గా మాట్లాడినా లేదా వార్తాపత్రికలో సానుకూలంగా రాసినా కొంతమంది జర్నలిస్టులు వారిని అవమానిస్తున్నారు. నా గురించి సానుకూలంగా ఉండేవారిని వేధించి అంటరానివారిగా చేస్తారు. ఇది అర్బన్ నక్సలైట్ల శైలి. ఏళ్ల తరబడి బీజేపీని ఏకాకిని చేసి, అంటరాని పార్టీగా చూశారు. అయితే ఇప్పుడు దేశం ఆ ఎత్తుగడలను గుర్తిస్తోంది. అర్బన్ నక్సలైట్లు దేశానికి హాని చేయడానికి నిరంతరం పనిచేస్తున్నారు. బీజేపీ సంస్థాగత బలం, సిద్ధాంతం ద్వారా అర్బన్ నక్సలైట్లను మనం ఓడించాలి.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు: హైకోర్టు కీలక ఆదేశాలు

విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్?లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్?ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్?లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్?లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## హరీశ్ రావు విచారణ.. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత

అక్కడ పోలీసులకు వ్యతిరేకంగా, హరీశ్ రావుకు అనుకూలంగా బీఆరచవతీచస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆరచవతీచస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు బీఆరచవతీచస్ కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, హరీశ్ రావు విచారణ ముగియనున్న నేపథ్యంలో బీఆరచవతీచస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి తరలి వస్తున్నారు.

## 200 శాతం టారిఫ్ లు విధిస్తాం.. ఫ్రాన్స్ కు ట్రంప్

ఆదేశంపై టారిఫ్స్ బాంబ్ పేల్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వైన్, షాంపైన్‌లపై ఏకంగా 200 శాతం టారిఫ్ విధిస్తానని బెదిరింపులకు దిగారు. అప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్ ఖచ్చితంగా దారికి వస్తాడని, బోర్డ్ ఆఫ్ పీస్ లో చేరుతాడని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు చేశారు. అంతేకాదు గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన మాక్రాన్? నుంచి తనకు వచ్చిన ఓ ప్రైవేట్ సందేశాన్ని కూడా ట్రంప్ ట్రూత్ పోస్టులో పంచుకున్నారు. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణకు ముగింపు పలకడం, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా అమెరికా 'బోర్డ్ ఆఫ్ పీస్'ను ఏర్పాటు చేసింది. గాజాలో పరిస్థితిని పర్యవేక్షించడం, మానవతా సహాయం, పునర్నిర్మాణం, సంఘర్షణ నివారణకు సంబంధించిన చర్యలను ఈ బోర్డు సమన్వయం చేస్తుంది. ఇందులో చేరాలని భారత్? సహా పలు దేశాలకు ట్రంప్ ఆఫర్ చేశారు. అయితే ఈ ప్రతిపాదనపై భారత్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. భారత్ ఈ చొరవలో భాగమైతే, పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియలో తన పాత్ర మరింత బలోపేతం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఈ బోర్డులో చేరేందుకు ఫ్రాన్స్ విముఖత వ్యక్తం చేసి.. ట్రంప్ ఆగ్రహానికి గురవుతోంది.

## హరీశ్‌రావును చూస్తే రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోంది

మండిపడ్డారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని సుప్రీంకోర్టే చెప్పిందని తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా.. రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడమేంటని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. హరీశ్‌రావును చూసి రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అన్నారు. చట్టం, న్యాయస్థానాలపై తమకు పూర్తి గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడరని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామన్నారు.

## దావోస్‌లో తెలంగాణ తొలి విజయం.. 'ఫ్యూచర్ సిటీ'లో భాగస్వామి కానున్న

ఈ నగరం భారత్ గర్వించదగ్గ ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ విశేషాలను తెలుసుకున్న యూఏఈ ప్రతినిధులు, నగరాభివృద్ధిలో తమ దేశానికి ఉన్న అనుభవాన్ని మరియు సాంకేతికతను తెలంగాణతో పంచుకోవడానికి ఆసక్తి చూపారు. ఈ భేటీ కేవలం చర్చలకే పరిమితం కాకుండా, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేసేందుకు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ, యూఏఈ ప్రభుత్వాల ఉన్నతాధికారులతో కూడిన ఒక సంయుక్త టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ టాస్క్‌ఫోర్స్ పెట్టుబడుల పర్యవేక్షణ, ప్రాజెక్ట్ రూపకల్పన ఇతర మౌలిక సదుపాయాల అంశాలను సమన్వయం చేయనున్నట్లుగా తెలుస్తోంది.

బాపూజీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టండి : అదనపు కలెక్టర్

తెలంగాణ రైజింగ్ - 2047

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను మంత్రి అబ్దుల్లాకు వివరించారు. రాబోయే 25 ఏళ్లలో తెలంగాణను ప్రపంచ ఆర్థిక హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా మౌలిక సదుపాయాలు,

## కేరళలో అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం- ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం

మొదటి పేజి తరువాయి

రాజ్యాంగ స్ఫూర్తికి, సభా పద్ధతులకు విరుద్ధమని అన్నారు. గవర్నర్ విస్మరించిన అంశాలను జోడించి మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని ప్రామాణిక పత్రంగా అంగీకరించాలని స్పీకర్ ను అభ్యర్థించారు.

కేంద్రంపై విమర్శలు గుప్పించిన విజయన్

మరోవైపు, కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి విజయన్ విమర్శలు గుప్పించారు. ఆర్థిక సమాఖ్య విధానం, రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఫలితంగా కేరళ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోందన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం ఈ అంశంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిందని తెలిపారు. అయితే అందుకు సంబంధించిన విషయాలు 12, 15వ పేరాలో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే సభా నిబంధనల ప్రకారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని స్పీకర్ తెలిపారు. కొన్ని అంశాలను వదిలేస్తూ గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమన్నారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగం కాపీలను మీడియాకు అందజేయాలని స్పీకర్ ఆదేశించారు.

### అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం

వివాదం నేపథ్యంలో క్యాబినెట్ ఆమోదించిన విధాన పత్రాన్నే గవర్నర్ ప్రసంగంగా స్పీకర్ గుర్తించారు. ఈ క్రమంలో ఆ ప్రసంగంలోని అంశాలపై ప్రతిపక్ష నేత వీ.డి. సతీశన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందని, అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని ఎండగట్టారు. గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాలు, అర్ధసత్యాలమయంగా ఉందన్నారు. రాష్ట్రంలోని పలు కీలక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్య రంగం ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని చెప్పుకొచ్చారు. అడవిజంతువుల దాడులను అరికట్టేందుకు విజయన్ సర్కార్ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మత్స్యకారుల జీవన పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధులు వినియోగంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. విజయన్ సర్కార్ తమ ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నట్లు తీవ్రస్థాయిలో స్పందించారు. ఇదిలా ఉండగా, గవర్నర్ ప్రసంగం విషయంలో అసెంబ్లీలో జరిగిన వివాదంపై కూడా సతీశన్ స్పందించారు. కేబినెట్ ఆమోదించిన అంశాలను ప్రసంగంలో విస్మరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎన్నికైన ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని గవర్నర్ కు మార్చే హక్కు లేదన్నారు. ఈ విషయంలో సీఎం అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు.

తమిళనాడు శాసనసభ నుంచి గవర్నర్ వాకౌట్

మరోవైపు, తమిళనాడు శాసనసభ సమావేశాల్లోనూ కీలక పరిణామం చోటుచేసుకుంది. శాసనసభ సమావేశాల్లో గవర్నర్ ఆర్ ఎన్ రవి తన ప్రసంగాన్ని చదవకుండా మధ్యలోనే వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరారు. అయితే గవర్నర్ నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని అభ్యర్థించినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్ భవన్ తెలిపింది.

## రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ముందుంటారని స్పష్టం చేసారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్ లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది: ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలని వెల్లడించారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారనున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలి, ఏపీకి రావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వచ్చే 3-4 ఏళ్లలో ప్రకృతి సేద్యం లక్ష్యంగా: గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు. ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా: ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబు లు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి పనిచేసేందుకు యూఏఈ అంగీకారం తెలిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు సహా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామని మార్రీ తెలిపారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి సీఎం చంద్రబాబు వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్లో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు లోకేశ్ , టీజీ భరత్ పాల్గొన్నారు.

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం.. వైసీపీ ఫేక్ ప్రచారంపై ఏపీ ప్రభుత్వం ఫైర్..

మొదటి పేజి తరువాయి

అమరావతి, జనవరి20 : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో వైసీపీ దుష్ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు నేపథ్యంలో కులాల మధ్య వైసీపీ చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తింది. ఫేక్ ఐడీలతో వైసీపీ సోషల్ మీడియా టీమ్ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

### తెలుగు ప్రైడ్ థీమ్‌తో ఎన్టీఆర్ విగ్రహం..

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిధుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అమరావతిలో తెలుగు ప్రైడ్




థీమ్‌తో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. గుజరాత్ ప్రైడ్ పేరుతో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదే తరహాలో తెలుగు ప్రైడ్ పేరుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా కూటమి సర్కార్ కసరత్తు చేస్తోంది. టూరిజాన్ని ఆకర్షించేలా.. ఎన్టీఆర్ విగ్రహం, ఫ్యూచర్ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

### పీపీపీ పద్ధతిలో..

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, పార్కును పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసేలా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని నీరుకొండ గ్రామస్తులు కూడా కోరారని ప్రభుత్వం స్పష్టం చేసింది. కులాల మధ్య చిచ్చు పెట్టేలా వైసీపీ వ్యవహరిస్తే... చర్యలు తీసుకోవాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఉండగానే దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత జగన్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని కూటమి నేతలు గుర్తుచేశారు.

## కొలంబస్ నుంచి చంద్రబాబు దాకా

చంద్రబాబు మాటలు విన్నప్పుడల్లా కొలంబస్? గుర్తుకువస్తాడు. 15వ శతాబ్దంలో స్పానిష్? రాజుల పనుపున 'కొత్త భూభాగాలను కనుగొన్న ఇటాలియన్? నావికుడు కొలంబస్? మాత్రమే కాదు. ప్రపంచంలోని 85 శాతాన్ని 500 ఏండ్లపాటు వలసలుగా పాలించి, వాటిని ఎంతగానో అభివృద్ధి చేసిన 'యూరోపియన్? రాజ్యాలూ గుర్తుకువస్తాయి. అంతేకాదు. వారు ప్రపంచ ప్రజలకు తమ మతాన్ని, భాషలను, సంస్కృతిని, జీవన విధానాలను 'నేర్పి, శ్వేతజాతి దురహంకారాన్ని కూడా పరిచయం చేసి, 'నాగరికులుగా మార్చటం కూడా గుర్తుకువస్తుంది. ఇది రాయటం ప్రత్యేకంగా చంద్రబాబును విమర్శించేందుకు కాదు. తమను తాము అధికులమని, నాగరికులమని, తమకు సంబంధించిన అంశాలు, లక్షణాలు అన్నీ గొప్పవని భావించేవారు ఇతరులను చిన్నచూపు చూడటం, దురహంకారంతో మాట్లాడటం మొదటి నుంచి ఉన్నదే. అయితే ఈ చరిత్ర, క్రిస్టఫర్? కొలంబస్?తో ఆరంభించి చూడటానికి కారణాలున్నాయి. అప్పటి నుంచి మొదలుకొని దాదాపు ప్రపంచమంతా మానవజాతి చరిత్రలోనే మొదటిసారిగా 'వలసవాదం' అనే కొత్తదశలోకి ప్రవేశించింది. అది రెండు పార్శ్వాలుగా పనిచేసింది. వలసలతో భూభాగాలను ఆక్రమించి అక్కడి సహజ వనరులను, మానవ వనరులను, మార్కెట్లను దోచుకొని రాజకీయంగా నియంత్రించే మెటీరియల్? పార్శ్వం ఒకటి. అక్కడి ప్రజల మతాలు, భాషలు, సంస్కృతులు, జీవన విధానాలు, భావజాలాలను హీనమైనవంటూ కొట్టివేసి, కించపరచి, తమ వాటిని నేర్పటం, బలవంతంగా రుద్దటం ద్వారా ఆ ప్రజలను తమకు తాము కాకుండా చేయటం, వలస పాలకుల మూసలోకి మార్చే సాంస్కృతిక పార్శ్వం రెండవది. ఈ రెండు పార్శ్వాలలో కనిపించే ఫిలసాఫికల్? సూత్రం ఒకటే. మేము అభివృద్ధి చెందాము. అభివృద్ధికి తగిన సాధనాలు మా వద్ద ఉన్నాయి.. ఆ కారణంగా మాకు సహజమైన రీతిలో కొన్ని హక్కులు, అధికారాలు లభిస్తాయి. ఇతరులు వెనుకబడిన వారు. వారిని దోపిడీ చేయడం మాకు సహజమైన రీతిలో లభించే హక్కు, అధికారం. అక్కడ దోపిడీ కోసం వనరులను వెలికితీయటం, అవసరమైన నిర్మాణాలు చేపట్టటం, తమ ఉత్పత్తులకు మార్కెట్లు తయారు చేయటం, మనుషులను మాకు ఉపయోగపడేటట్లు మార్చటం వల్ల ఆ వలస దేశాలు 'అంతకుముందు కన్నా అభివృద్ధి చెందుతాయి.' కనుక 'మా వల్లనే మీరు అభివృద్ధి చెందారు సుమా' అని థియరీలు రాస్తారు. అక్కడి ప్రజలకు వివరించి నమ్మించజూస్తారు. ఇదంతా మొదటి పార్శ్వంలో ఇమిడి ఉన్న సూత్రం. ఇది 500 సంవత్సరాల వలస పాలనాచరిత్ర పొడవునా, అన్ని వలస రాజ్యాలు, అన్ని వలస దేశాలలో పాటించిన సూత్రమే. ఇదే సూత్రానికి, వలస సంప్రదాయానికి ఒక వర్తమాన వారసుడు చంద్రబాబు. ఆయనది అంతర్గత వలససూత్రం. రెండవ పార్శ్వానికి వస్తే ఇదే సూత్రీకరణను వలసవాదులు వర్తింపజేశారు. మీ మతాలలో అన్నీ లోపాలే ఉన్నాయి. మా మతం అన్ని విధాలా ఉత్కృష్టమైనది. మీవి మొరటుభాషలు, మావి నాగరికమైనవి కావటమే కాదు. ఇవి నేర్చుకుంటేనే మీకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. మా భాష మాట్లాడితే సమాజంలో గౌరవం ఉంటుంది. మా భాషలలో గొప్ప సాహిత్యం ఉంది. తత్వశాస్త్రాలు ఉన్నాయి. ఇవి నేర్చుకుంటే ఉన్నత విద్యావకాశాలు, మా దేశాలలో విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వస్త్రధారణ, ఆహార విహారాలు, నలుగురిలో నడుచుకునే తీరు వంటివి కూడా మావే మెరుగైనవి.. అందువల్ల వాటిని అనుసరించండి.. మా నుంచి నేర్చుకోండి.. లేనట్టయితే మిమ్ములను హేళన చేస్తాము.. అవమానాలకు గురి చేస్తాం



అనే రీతిలో వ్యవహరిస్తారు. ఈ విధమైన రెండవ పార్శ్వం కూడా వలస పాలకుల నుంచి వలస దేశాలు అన్నిటా కనిపించింది. ఇందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అన్నీ చరిత్రలో నమోదైనవే. చంద్రబాబు ఈ విధమైన వలస సంప్రదాయానికి కూడా ఒక వర్తమాన వారసుడు. గమనించవలసిందేమంటే, యూరోపియన్? వలస పాలకులు తాము అనుసరించిన ఈ రెండు పార్శ్వాల గురించి ఎంత మాత్రం దాపరికం లేకుండా మాట్లాడారు, పుస్తకాలు రాశారు, చట్టాలను సైతం చేశారు. ఇటలీ, స్పెయిన్?, పోర్చుగల్?, ఇంగ్లాండ్?, నెదర్లాండ్స్?, ఫ్రాన్స్? ఎవరూ ఇందుకు మినహాయింపు కారు. కొలంబస్? కాలంలో మొట్టమొదటి వలసగా మారిన కరీబియన్? దీవుల నుంచి మొదలుకొని ఉత్తర, దక్షిణ అమెరికాలు, ఆఫ్రికా, ఆసియా, తూర్పు ఆసియా వరకు ఇదే కనిపిస్తుంది. అన్ని చోట్లా దోచుకోవటం మిమ్మల్ని అభివృద్ధి చేశామనటం, అందరి మతాలు, భాషలు, సంస్కృతులను దెబ్బతీసి కించపర్చటం, మిమ్ములను నాగరికులు చేశామనటం.. ఈ రెండు విధాలైన వలసవాద, సామ్రాజ్యవాద సంప్రదాయాలకు వారసుడు చంద్రబాబు. తనతోపాటు అదే విధంగా మాట్లాడే మరికొందరి గుంపు. అదే భావజాలాన్ని తమ ప్రాంతపు సామాన్య ప్రజలలోకి కూడా కొంతవరకు ఎక్కించగలిగారు. బయటి పాలకులు 500 ఏండ్లలో ఇంతకన్నా తీవ్రమైన దుర్మార్గాలకు కూడా తలపడ్డారు. ఎన్నోచోట్ల, ముఖ్యంగా చిన్న సమాజాలలో, వారి స్వంత స్థానిక భాషలు అన్నవే లేకుండా చేశారు. ఆ భాషలలో విద్యాబోధనలు ఆపటం, ఇతరత్రా కమ్యూనికేషన్? సదుపాయాలు, ప్రచురణలు లేకుండా చేయటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నిలిపివేయటంతో కొత్త తరాలు వచ్చే కొద్దీ ప్రజల సొంత భాషలు, సంస్కృతులు లేకుండాపోయాయి. ఈ ప్రభావం ఎంత తీవ్రంగా పని చేసిందో తెలుసుకోవాలంటే ఆఫ్రికాను ఉదాహరణగా తీసుకోవాలి. ఆ సువిశాల ఖండంలో వేలాది తెగలు, భాషలు ఉండేవి. వలస కాలంలో తెగలు కొనసాగినా భాషలు మాయమవుతుండటంతో భాషా వలసవాదానికి వ్యతిరేకంగా మేధావులు, రచయితలు ఉద్యమాలు చేశారు. దానిని ఆఫ్రికన్? సంస్కృతులు, స్వాతంత్ర్యాల పరిరక్షణలో భాగంగా మార్చారు. తెలంగాణ భాషా సంస్కృతుల విషయంలో చంద్రబాబు వంశస్తులైన కోస్తా వలస పాలకులు అనుసరిస్తూ పోయింది కూడా ఈ విధమైన అంతర్జాతీయ వలస పాలనా సంప్రదాయాన్నో, ఆధిపత్య ధోరణినే. కనుక, తెలంగాణను, హైదరాబాద్?ను అభివృద్ధి చేసింది తానేనని సగటున వారానికొకసారి ప్రకటించుకునే చంద్రబాబు నుంచి మొదలుకొని, ఇక్కడి వారికి వరిసాగు, వరి అన్నం, భాషతీరు, పిండివంటలు, పచ్చళ్లు, పండుగలు, కట్టుబాట్లు తామే నేర్పామని, సాహిత్యం తమదే తప్ప ఇక్కడేమీ లేదనే దురహంకారుల వరకు అందరినీ 500 ఏండ్లుగా వలస చరిత్రకు, సంప్రదాయానికి కొనసాగింపుగానే చూడాలితప్ప.. విడిగా కాదు. ఇతర దేశాల ప్రజలకు నాగరికత లేదని, వారిని నాగరికులుగా మార్చటం తమ గురుతర బాధ్యత అని పాశ్చాత్యులు కొందరు నిజంగానే నమ్మారు. దానితో ఆ బాధ్యతను నిర్వర్తించటాన్ని వైట్? మ్యాన్స్? బర్డెన్? అని పేరు పెట్టుకున్నారు. అదే పద్ధతిలో తెలంగాణను అభివృద్ధి పరచటం, ఇక్కడి వారిని నాగరికులుగా చేయడం కోస్తా మ్యాన్స్? బర్డెన్?గా చంద్రబాబు వంశస్తులు భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఒక విచిత్రమేమిటంటే, ఆర్థికశాస్త్రంలో ఎంఏ చదివిన చంద్రబాబుకు కొన్ని ఆర్థిక సూత్రాలు బోధపడినట్టు లేవు. లేదా తెలియనట్టు నటిస్తున్నారు. పెట్టుబడిదారులు ఎక్కడికో వెళ్లి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో పోరు. అక్కడి వనరులను, ఇతర అవకాశాలను ఉపయోగించుకుని లాభపడేందుకు మాత్రమే పోతారు. యూరోపియన్లు ప్రపంచమంతటికి పోయినా, కోస్తా వారు తమిళనాడు, కర్ణాటక వెళ్లినా, తెలంగాణకు వచ్చినా, హైదరాబాద్?లో ఏదైనా చేసినా అంతేతప్ప మరొకటి కాదు. కోస్తా ధనిక వర్గాల ఈ విధమైన లాభాలవేట వల్లనే వారి స్వస్థలమైన కోస్తా అభివృద్ధిని గాలికి వదలటంతో వక్రీకృత అభివృద్ధి జరిగిందని అక్కడి ఉద్యమకారులు స్పష్టంచేస్తున్నారు.మరి తెలంగాణను ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పే తాము కోస్తాను, ఇతర ఆంధ్రా ప్రాంతాలను నిర్లక్ష్యం చేయటంలో పని చేసిన వలస సంప్రదాయ ఆర్థిక సూత్ర రహస్యాలేమిటో ఆర్థికశాస్త్ర అధ్యయనం చేసిన చంద్రబాబు వివరించాలి. తాము మద్రాసుతో విడిపోయిన తర్వాత తెలంగాణతో విలీనాన్ని, రాజధానిగా హైదరాబాద్?ను కోరుకున్నదే వాటిని అంతర్గత వలసలుగా మార్చుకునేందుకే కదా. వలసవాదులకు ఆ దోపిడీ ఫలితాలను తగినంతకాలం అనుభవించిన మీదట.. ఒక మానసిక స్థితి ఏర్పడుతుంది. అది తమ వలసలను కోల్పోయిన తర్వాత కూడా వదలిపోదు. గతం గుర్తుకువచ్చి బా ధ కలుగుతూ ఉంటుంది. వలస రాజ్యంలో తాము చేసిన 'అభివృద్ధి' తరచూ రాత్రి కలలోకి వచ్చి అ య్యో అదంతా కోల్పోయామే అని కలవరిస్తుంటా రు. మరునాడు పలవరిస్తుంటారు. ఆ మానసిక వ్యా ధికి ఒక చికిత్స ఉన్నది. అది, అటువంటి కలలు వ చ్చినా కనీసం మరునాడు పలవరింతలు ఆపి, తమ రాష్ట్రం అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించుకోవటం,

# అప్పుడు టీచర్ ఇప్పుడు డైరెక్టర్....



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గం సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ ప్రమాణ స్వీకారం చేయగా ఆమెతో పాటు తిర్యాని మండలానికి చెందిన (రిటైర్డ్ టీచర్) నైతం రామచందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆసిఫాబాద్ ఇన్చార్జ్ శ్యాం నాయక్ ఆయనను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంకం గౌరయ్య, బొల్లం రాకేష్, కోన సురేష్, మేర చందు, కనుకుంట్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చని పోయిన కుటుంబాన్ని ఆత్మీయం గా పరామర్శించిన నాగుర్ల


### ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ



**అక్షరవిజేత, జయ శంకర్ భూపల పల్లి జిల్లా( జన వరి, 20) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన బాలవేణి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు ( నవత వెంకన్న ) మంగళవారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించి..ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న బాలవేణి అంజి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మేదరమెట్ల గ్రామం మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, బీఆరచవతీతీచస్ మండల నాయకులు బాలవేణి వీరస్వామి గౌడ్, బాలవేణి శ్రీనివాస్ గౌడ్, కట్ల స్వామి, కట్ల భాస్కర్, మాటూరి రాజమౌళి, బాలవేణి రవి గౌడ్, గట్టు రాజమౌళి గౌడ్, పెంతల దేవేందర్ తదితరులున్నారు.

# కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### చర్చి పాస్టర్లకు చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జీఎస్సార్...





**అక్షరవిజేత, జయశంకర్ భూప ల పల్లి జిల్లా (జనవరి, 20) :** కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మొత్తం 47 చర్చిల పాస్టర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.14,10,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని క్రిష్టియన్లకు 47 చర్చీలకు గాను నిర్వహణకు రూ.14,10,000 లక్షలు మంజూరయ్యాయన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారువివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్... రూ.200 లక్షల వ్యయంతో భూపాలపల్లి 5 ఇంక్లైన్ కమాన్ నుండి భాస్కర్ గడ్డ వరకు బీటీ రోడ్డు వైడెనింగ్ పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.150 లక్షల వ్యయంతో భాస్కర్ గడ్డ పోషమ్మ దేవాలయం నుండి వేశాలపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, మరో రూ.200 లక్షలతో వేశాలపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీ ప్రహారీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిపహాడ్,గ్రామనికి చెందిన గురుకుల ఉపాధ్యాయుడు లిడా: కుమ్మరి ఓదేలుకులి

### కాళోజీ నారాయణరావు జాతీయ సాహిత్యస్ఫూర్తి రత్న పురస్కారం



**అక్షరవిజేత, జయ శంకర్ భూప లపల్లి జిల్లా( జనవరి 20) :** జయ శంకర్ భూప లపల్లి జిల్లా మొగుళ్ళ పల్లీ మండలం గుడి పహాడ్ గ్రామ నికి చెందిన కుమ్మరి ఓదేలు గురుకుల విద్యా బోధనలో గ్రామీణ పేద విద్యార్థులకు సుదీర్ఘకాలంగా తెలుగు భాష సంస్కృతి సాంప్రదాయాలు మానవతా విలువలను బోధిస్తూ, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, అత్యున్నత శిఖరాలను అధిరోహించే విధంగా తోడ్పడిన ఉపాధ్యాయుడికి దక్కిన విశిష్ట సత్కారం. హన్మకొండ జిల్లా వెలేరు తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో తెలుగుభాషోపాధ్యాయులుగా పని చేస్తున్న డాక్టర్ కుమ్మరి ఓదేలుకు సాహిత్య రంగంలో చేస్తున్న కృషికిగాను కాళోజీ నారాయణరావు సాహిత్య స్ఫూర్తిరత్న జాతీయ పురస్కారం ప్రకటిస్తూ వైద్యుల గ్లోబల్? ఫౌండేషన్ నుండి లేఖ చేరింది. త్వరలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఈ పురస్కారమును అందుకోబోవుచున్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

# బిల్డర్ నాగరాజు అరాచకం ?

### కోకాపేట్?లో చట్టాలకు సవాల్ విసిరిన అదనపు నిర్మాణాలు

### కోకాపేట్ అక్రమ నిర్మాణాలకు అధికారులే పునాది.... ఫైర్ సేఫ్టీ కి సమాధి





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** నార్సింగి సర్కిల్ పరిధిలోని కోకాపేట్ గ్రామంలో అక్రమ అదనపు అంతస్థులు హద్దులు దాటుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంలో బిల్డర్ నాగరాజు పాత్రపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలు, నిబంధనలు లెక్కచేయకుండా అదనపు అంతస్థులు నిర్మిస్తున్నాడన్న ఆరోపణలు ఇప్పుడు బహిరంగంగా చర్చకు వస్తున్నాయి.

**ఇది అభివృద్ధియా.?**

లేదా అధికార --రాజకీయ అండతో సాగుతున్న అరాచకమా.?అనే ప్రశ్నలు ప్రజలను కలవరపెడుతున్నాయి. అనుమతులు లేకుండానే అదనపు అంతస్థుల నిర్మాణాలా.? స్థానికుల ఆరోపణల ప్రకారం,ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండానే నిబంధనలు ఉల్లంఘిస్తూ టౌన్ ప్లానింగ్ నియమాలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న సందేహాలు బలపడుతున్నాయి.అంతస్థుల మీద అంతస్థులు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

**అధికారుల మౌనం వెనుక బిల్డర్ ప్రభావమా.?**

నిర్మాణం మొదలైన నాటి నుంచి నోటీసులు లేవు, సీజ్ చర్యలు లేవు.ఇది కేవలం నిర్లక్ష్యమా.? లేదా బిల్డర్ నాగరాజు ప్రభావం ముందు అధికారులు చేతులు ఎత్తేశారా.? అనే అనుమానాలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. రేపు ఏదైనా అగ్ని ప్రమాదం నిర్మాణ కూలిపోవడం సెల్లార్ ప్రమాదం సంభవిస్తే బిల్డర్ నాగరాజు బాధ్యత తీసుకుంటారా.?లేదా అధికారుల మీదకు నెట్టేస్తారా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఇదే కోకాపేట్?లో బిల్డర్ నాగరాజుపై వినిపిస్తున్న ఆరోపణలు నిజమా కాదా తేల్చి ప్రభుత్వం బాధ్యత తీసుకుని చర్యలకు ఉపక్రమించాలని ప్రజల నుండి డిమాండ్లు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

# మొగుళ్ళపల్లి బ్రాండి షాపుల లైసెన్స్ రద్దు చేయాలి..

### రెండు బ్రాండ్ షాపులు సిండికేట్ గా ఏర్పడి గత కొన్ని సంవత్సరాల నుండి కోట్లు సంపాదించుకుంటున్న వైనం..

### మండల గ్రామ మద్యం ప్రియులకు రోజుకు రొండు లక్షల పెనుబారం.

### బ్రాండి షాప్ మెయిన్ రోడ్డు మీద ఉండడంతో బైకుల పార్కింగ్ రోడ్డు మీద, ట్రాఫిక్ జాం వాహనదారులకు ఇబ్బంది..

### త్వరలో మహిళా సంఘాలు ధర్నా చేయనున్నట్లు సమాచారం..







**అక్షర విజేత: జయ శంకర్ శంకర్ భూపాలపల్లి జిల్లా(జనవరి, 20) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం రెండు వైన్ షాపులకు లైసెన్స్ లు జారీ చేయగా..అందులో ఒకటి గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి రిజర్వుడ్ కావడంతో..మరొకటి జనరల్ వ్యక్తికి రిజర్వుడ్ అయింది. కాగా ఈ రెండు వైన్ షాప్ ల యజమానులు సిండికేట్ గా ఏర్పడి..ఒకటి రిటైల్ గా..మరొకటి బెల్ట్ షాపులకు కేటాయించారు. దీంతో రిటైల్ షాప్ లో బ్రాండెడ్ మద్యం లభించదు. కానీ బెల్ట్ షాపులకు కేటాయించిన షాపులో మాత్రం బ్రాండెడ్ మద్యంను బెల్ట్ షాపులకు ఇస్తారు. బెల్టు షాపులకు ఇచ్చే మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తారు. దీంతో బెల్ట్ షాపు యజమానులు విక్రయించే మద్యానికి బ్రాందీ షాప్ యజమానులు క్వాటర్ బాటిల్ కు 40 నుంచి 50 రూపా సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరియు రిటైల్ బ్రాండ్ షాప్ మెయిన్ రోడ్డు మీద ఉండడంతో బైకుల పార్కింగ్ రోడ్డు మీదకి వస్తున్నాయి దీంతో ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి. గత కొన్ని సంవత్సరాల నుండి మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బ్రాండ్ షాప్ యజమానులు సిండికేట్గా ఏర్పడి కోట్లు సంపాదించుకున్న వైనం మొగుళ్ళ పల్లీ మండల అన్ని గ్రామ లలో మధ్యతరగతి ప్రజల మీద పెనుబారం పడుతుంది ఇప్పటి కయినా సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే మండల వ్యాప్తంగా చర్యలను తీసుకునేందుకు మహిళా సంఘాలు త్వరలో ధర్నా చేయనున్నట్లు సమాచారం. సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామ సభలో తీర్మానం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రజా ప్రతినిధుల ద్వారా తెలియ వచ్చింది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి బ్రాండీ షాప్ ల మీద చర్యలు తీసుకోవాలని లేకుంటే మండల కేంద్రంలో ధర్నాలు చేస్తామని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత: జయశంకర్ భూపల పల్లీ జిల్లా (జ నవరి, 20) :** సీఎం కప్ పోటీలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం టార్చ్ ను వెలిగించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ క్రీడా విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి









**అక్షర విజేత:** నారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే 3వ తరగతి విద్యార్థిని వైష్ణవి 4వ తరగతి విగ్నేష్ అనే విద్యార్థిని తన యొక్క ఇంగ్లీషు పుస్తకాన్ని తీసుకొని చదవమని అడగ్గా వైష్ణవి ఎంతో చక్కగా చదవడంతో ఎమ్మెల్యే మెచ్చుకొని విద్యార్థులను అభినందించారు ఇలాగే మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మరియు మీకు చదువు నేర్పిన గురువులకు ముఖ్యంగా మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశా నిర్దేశం ఎమ్మెల్యే గారు చేశారు, అలాగే విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఉండాలని నాణ్యమైన భోజనాన్ని అంది ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,పాఠశాల ఉపాధ్యాయురాలు మేఘవత్ లత,పండరీ రెడ్డి,రామకృష్ణ,మాజీ ఎంపీటీసీలు,మజీద్ మాజీ కౌన్సిలర్,సాయిలు పటేల్,శాతం దత్తు,షారు ఖాన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 1000 హెల్మెంట్లను అందజేస్తా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య











**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా,ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని, మండల్ జి పి ఎల్ కన్వెన్షన్ హాల్ లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అరైవ్ అలైవ్ భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య,మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల డిజిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాణాలను మనమే కాపాడుకోవాలని. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు, చట్టానికి విరుద్ధంగా వెళితే చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు,. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.,

# ఎం.పీ.యూ.పీ.ఎస్ పాఠశాలలో 22వేల విలువైన షూస్ బహుకరణ



**అక్షర విజేత- హన్మకొండ/పులిగిల్ల :** ఎంపీ యూపీఎస్ పులిగిల్లలో రూ.22వేల రూపాయల విలువైన షూస్ బహుకరణ

పులిగిల్ల గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో జె. రఘు ఆధ్వర్యంలో రూ.21 వేల రూపాయల విలువైన షూస్?ను విద్యార్థులకు బహుకరించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ కున్సోత్ హనుమంతరావు మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను గుర్తించి ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని, దాతల సేవాభావం అభినందనీయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో విద్యార్థుల సంక్షేమానికి ముందుకు వచ్చిన శ్రీ జె. రఘుకి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ..ఈ సహాయం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. యూనిఫామ్ తో పాటు షూస్ వేసుకోవడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పాఠశాలలో క్రమశిక్షణ అలవాటు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి బూట్లు ఇచ్చిన దాత రఘును అభినందించారు .ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు ఉమా, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్ మరియు ఉప సర్పంచ్ మల్లికార్జున్ నిరోషా అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సూరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. షూస్ అందుకున్న విద్యార్థులు జె. రఘుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






**అక్షర విజేత :** నారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ అధికార కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా రైతులకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. నారాయణఖేడ్ నియోజకవర్గానికి మొత్తం వచ్చిన పనిముట్లు 109 అందులో కల్టివేటర్ 21 స్ప్రేయర్లు 77, బ్రష్ కట్టర్ 3, పవర్ విడర్ 1 రోటవేటర్ 4 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1 స్ట్రెవ్ బ్యాలెర్ 1 నారాయణఖే నియోజకవర్గానికి రావడం జరిగింది అందుకు ప్రతి ఒక్క రైతు కూడా ఇలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ద్వారా వచ్చే పనిముట్లు నాణ్యమైనవి మరియు ఎక్కువ కాలం వాటి పనితనం ఉంటుందని ఎమ్మెల్యే రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నారాయణఖేడ్ ఏడి నూతన్ కుమార్ , వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రైతులు తదితర ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణ పనులు ప్రారంభం

### మున్సిపాలిటీలో నాలుగు లైన్ ల రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై గల కట్ట మైసమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న ప్రత్యేక పూజలు చేసి అక్కడ నిర్మిస్తున్న ఆలయ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణకు హైదరాబాద్ మెట్రోపాలిటీ డెవలప్మెంట్ అథారిటీ నిధులు 18 కోట్ల రూపాయలతో పనులను, ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి రోడ్డు వరకు నాలుగు లైన్ ల రోడ్డు పనులకు హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులు 60 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వ పాలనలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలోనే 200 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా మార్చడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇక్కడే ఉంటుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రిజిస్టర్ కార్యాలయాలు ప్రారంభిస్తున్న తరుణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు రిజిస్టర్ కార్యాలయానికి అనుసందంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, జడల రవీందర్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్ రావు, కప్పరి చందు, జలమోని రవీందర్ ముదిరాజ్, చెనమోని యాదగిరి, పప్పె శ్రీను, ఇందూరి శ్రీనివాస్, శశిధరప్ప, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం..



నీలం మధు ముదిరాజ్..




**అక్షర విజేత పటాన్చెరువు :** పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని నూతన దేవాలయాల నిర్మాణానికి పురాతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్దారంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ పనులను ఆయన పరిశీలించారు. అంతకుముందు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం లక్దారంలో చేపట్టడం సంతోషకరమన్నారు. ఇప్పటికే తనవంతుగా సహాయంగా ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బెతానీ సంరక్షక అనాధా శ్రమంలో సోదరుని పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత మాసాయిపేట :** చేపూరి సురేష్ 37 వ పుట్టినరోజు సందర్భంగా మెదక్ జిల్లా శివంపేట్ మండలం మగ్గంపూర్ గ్రామ శివారులో గల బెతానీ సంరక్షక అనాధాశ్రమంలో పిల్లలకు ఒకరోజు అన్నదానం చేయడం జరిగింది. ఈ ఆశ్రమంలో 70 మంది చిన్నపిల్లల మొదలుకొని 40 సంవత్సరాలు వయసు గల వారు ఉన్నారు. వీరిలో చాలామంది వికలాంగులు మరియు మతిస్థిమితం లేని వారు ఉన్నారు. సోషల్ వర్కర్ వీరబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. వీరబాబు మాట్లాడుతూ మీ యొక్క సహోదరుడైన చేపూరి సురేష్ యొక్క పుట్టినరోజు వేడుకలు మా ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సోషల్ వర్కర్ వీరబాబు, సిస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసముదాయ సమావేశాల తేదీల మార్పుకై వినతి



**అక్షరవిజేత,రాయికల్ :** వసంత పంచమి, గణతంత్ర దినోత్సవం, సమ్మక్క--సారక్క మహాజాతర నేపథ్యంలో ఈ నెల 23, 24, 30 తేదీల్లో నిర్వహించదలచిన (విద్యాసముదాయ) స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను 2026జనవరి 27 నుంచి 29 తేదీల మధ్యలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం పంపినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అలాగే వసంత పంచమి సందర్భంగా బాసర దర్శనాలు, పాఠశాలల్లో ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసాలు, అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలుగుతాయని, అలాగే సమ్మక్క--సారక్క మహాజాతరకు అనేక మంది ఉపాధ్యాయులు వెళ్లే అవకాశం ఉన్నందున ఆ రోజున సమావేశాలు నిర్వహించవద్దని, అదేవిధంగా మహాజాతరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల సాధారణ సెలవులు ప్రకటించాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సంఘ పక్షాన కోరినట్లు, ఈ వినతిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర విద్యాశాఖ కు పంపినట్లు స్వామి యాదవ్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్?గా బాధ్యతలు చేపట్టిన కె. హరిత మంగళవారం రోజు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ బిఆరచవతీతీచస్ నాయకురాలు మర్సకోల సరస్వతి ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ నిస్సార్ అహ్మద్ బలరాం గంధం శ్రీనివాస్ జావీద్ సాజిద్ తాజ్ శంకర్ రవి సంజీవ్ సత్తన్న బట్టి శంకర్ సున్కకర్ పాపయ్య బట్టి ప్రభాకర్ దాగం దామోదర్ దారిశెట్టి తిరుపతి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవాలి!.



**అక్షరవిజేత మామడ :** మండలంలోని పొన్కల్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజారెడ్డి,ఉపసర్పంచ్ పొర్పెల్లి రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనిని వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమం లో టిఏ సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగముత్యం, గంగన్న, కూలీలు తదితరులున్నారు.

## మొగుళ్ల పల్లి మండలం లో ప్రభుత్వ ఆదేశానుస రం సీఎం కప్పు క్రీడాల పోటీలు..

**అక్షరవిజేత, జయ శంకర్ భూప ల పల్లీ జిల్లా (జనవరి, 20) :** ప్రభుత్వ ఆదేశానుసారం, ఈనెల 22న సీఎం కప్పు క్రీడా పోటీలు క్లస్టర్ స్థాయిలో నిర్వహించనున్నట్లు మొగుళ్ళ పల్లీ ఎంపీడీవో ఎంఈఓ లు ఒక ప్రకటన లో తెలిపారు. వివిధ గ్రామాలను నాలుగు పాస్టర్లు విభజించడమైనది క్లస్టర్ ఎక్కడ ఉంటే అక్కడ పాల్గొనగలరని తెలియజేయడమైనది

**ఈ క్రింది విధంగా క్లస్టర్లు విభజించడం అయినది**

1. మొగుళ్ళపల్లి క్లస్టర్లు
   మొగుళ్ళపల్లి, ఆకినపల్లి ఇప్పలపల్లి, పోతుగల్, బద్దంపల్లి కొరికిశాల, ములకలపల్లి
2. మోట్లపల్లి క్లస్టర్ కు
   మోట్లపల్లి, పెద్ద కోమటిపల్లి పర్లపల్లి, పిడిసిల్ల, గణేష్ పల్లి గుండ్ల కర్తి, ఎల్లారెడ్డిపల్లి,మెట్టుపల్లి
3. ఇసిపేట క్లస్టర్ కు
   పాతిస్పేట, కొత్త ఈ సి పేట చింతలపల్లి, రంగాపూర్ మేదరమెట్ల, అంకుషాపూర్
4. వేములపల్లి క్లస్టర్ కు వేములపల్లి, నర్సింగాపూర్ బంగ్లా పల్లి, గుడిపాడు,కాసలపాడు

వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు
మొగుళ్లపల్లి.. రాజయ్య-9848190566
మోట్లపల్లి
సందీప్-7569743089
వేములపల్లి
హెచచవతీతీచం బిక్షపతి -9441144678
కార్తీక్-9959899256
ఇసిపేట
మహేష్-9553892215

## 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న మున్నూరు పుష్పలత శ్రీకాంత్

సుమారు 13 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాం

స్పీకర్ సహకారంతో 16వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

16వ వార్డుకు చెందిన మున్నూరు పుష్పలత శ్రీకాంత్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశిస్తున్నామని మున్నూరు పుష్పలత శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్నూరు శ్రీకాంత్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, 16వ వార్డు బీసీ మహిళ రావడం వలన మా సతీమణి మున్నూరు పుష్పలతను కాంగ్రెస్ పార్టీ తరపున నిలబెట్టాలనుకుంటున్నానని తెలిపారు. కాలనీ ప్రజల సహకారం మాకు మెండుగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ మాకు కేటాయిస్తే గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 16వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు.

## బాబాసాహెబ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...!బత్తుల రంజిత్



**అక్షరవిజేత మామడ:** మండల కేంద్రంలో శుక్రవారం రోజు జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఈ నెల ఇరవై మూడవ తేదీన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు బహుజన సంఘాల సభ్యులు నాయకులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవుళ్ల మధుకర్, ప్రధాన కార్యదర్శి కప్పకంటి సురేష్, మామడ గ్రామ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎలుగు నరేందర్, అధ్యక్షుడు చిలుక సుధాకర్ , సృజన్, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత – హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్?ను పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డిఓ ) చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి బౌసింగ్ రైతు రక్షణ సమితి సహాయ కార్యదర్శి సురావు బాపూరావు, జిల్లా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించిన నవశకం అధ్యక్షులు మేకల రమేష్



**అక్షర విజేత ఎర్రుపాలెం:** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసే ప్రయత్నంలో పోటీ పరీక్ష నిర్వహించడం మంచి పరిణామం అని ఎంఈఓ మురళీమోహన్రావు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఎర్రుపాలెం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నవశకం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీపరీక్ష ప్రశ్నపత్రాలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ మురళి మోహన్ ప్రారంభించి మాట్లాడుతూ నవశకం అధ్యక్షులు మేకల రమేష్ విద్యార్థులకు పోటీ పరీక్షలను పెట్టడం వలన వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని దీని మూలాన విద్యార్థులకు మనోధైర్యాన్ని పెంపొంది విధంగా తోడ్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలని లక్ష్యంతో ఈ పోటీ పెట్టామని ముందు ముందు కూడా అందరి సహాయ సహకారాలతో మరెన్నో సేవా కార్యాలు చేస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు బొగ్గుల మదనమోహన్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, నంద్రు వెంకటేశ్వరరావు,కోట జయరాజు, కొమ్ము శ్రీను, నవశకం సభ్యులు సగ్గుర్తి ముత్యాలరావు, సగ్గుర్తి వెంకటేష్,దేవరకొండ సుధాకర్, రాజేష్, ప్రధానోపాధ్యాయులు రాజు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులతో చెలగాట మాడుతున్న ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు

పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన విద్యాధికారులు.

సిపిఐ నాయకులు మండల కార్యదర్శి కావలి సురేష్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు కనీసం సౌకర్యాలు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఏఐఎసచవతీతీచఫ్ సిపిఐ నాయకులు మండల కార్యదర్శి కావలి సురేష్ అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దానర్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులను విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్న పట్టించుకోని విద్యాధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తూ సరైన సౌకర్యాలు లేకుండా, పార్కింగ్ లేకుండా, ఆటస్థలాలు లేకుండా, పాఠశాల భవనాలను నిర్మించి నడుపుతున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని విద్యాధికారులను డిమాండ్ చేశారు. ఏఐఎసచవతీతీచఫ్, సిపిఐ నాయకులు మండల కార్యదర్శి కావలి సురేష్ ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు సరైన సౌకర్యాలు లేకుండా ఇష్టం వచ్చినట్టు ఫీజులు దండుకుంటూ పార్కింగ్ లేకుండా బస్సులు రోడ్లమీద పెడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన కొన్ని పాఠశాలలు పరిమిషన్ లేకుండా నడుపుతున్నారు. ఈ స్కూళ్లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ నాయకులు బండి నరసింహా, ఏఐఎసచవతీతీచఫ్ నాయకులు అఖి, బన్నీ, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు అంకుషాపురం గ్రామంలో ప్రజా బాట

విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్

అంకుషాపురం గ్రామంలో విద్యుత్ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్ లు



**అక్షరవిజేత, జయశంకర్ భూపలపల్లి జిల్లా ప్రతినిధి(జనవరి, 20) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుషాపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత–లింగమూర్తి దంపతులు, ఉప సర్పంచ్ గజ్జి కుమారస్వామి యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్ కు వినతి పత్రంను అందజేశారు. గ్రామంలో ప్రజలకు నిరంతర విద్యుత్ అందచేసేందుకు కృషి చేయాలని, పలుచోట్ల విద్యుత్ ఫోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని, ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని వారు కోరారు.

# క్లస్టర్ లెవెల్ సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**అక్షర విజేత మామడ:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ మొదలు పెట్టిన సీఎం కప్ క్రీడలు క్లస్టర్ లెవెల్ లో మామడ జడ్పీహెచచవతీతీచస్ పాఠశాల లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో సెలెక్షన్ అయిన వాళ్లని మండల స్థాయి లో ఆడించడం జరుగుతుందని అన్నారు. మండలకేంద్రంలో మండల స్థాయిలో ఇరవై ఎనిమిదవ తారీకు నుండి ముప్పైఒకటవ తారీకు వరకు సీఎం కప్ ఆటలు జరుగుతాయి. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి,ఎంఈఓ వెంకటరమణారెడ్డి, జిపిఓ నువ్వుల రాజేందర్ సర్పంచు చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్,పిడి సత్యనారాయణ, పోశెట్టి , క్రీడాకారులు,యువకులు పాల్గొనడం జరిగింది.

## భూ రీసర్వే చేయడం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన సదస్సు

మొగుళ్ళపల్లి తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి, 20) :** భూ రీ సర్వే చేసి రైతులకు న్యాయం చేసేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. భూ రీ సర్వే ద్వారా పొలాల గట్టు హద్దులు, రోడ్లు, చెరువులు, కాలువలు అన్నింటిని గుర్తించి, ఖచ్చితమైన హద్దురాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు సంబంధించిన అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన ఖచ్చితమైన భూపటంశాన్ని తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి సిహెచ్ పి ప్రైవేటీకరణను ఆపాలి హెచ్ఎంఎస్ డిమాండ్




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** గోలేటి సిహెచ్ పిలో ప్రైవేట్ లోడర్స్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హెచచవతీతీచంఎస్ యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఇంచార్జ్ అధికారి శ్రావణ్ కు వినతిపత్రం ఇచ్చారు ఏఐటీయూసీ నాయకత్వం గోలేటి సిహెచ్ పి ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర చేస్తోందని హెచ్ ఎం ఎస్ ఆరోపించింది.ప్రైవేట్ లోడర్స్ వల్ల కంపెనీ డ్రైవర్లు టెక్నీషియన్లు ఉపాధి కోల్పోతున్నారని మండిపడ్డారు వెంటనే ప్రైవేట్ కాంట్రాక్టులను రద్దు చేసి సింగరేణి లోడర్ల ద్వారానే పనులు చేయించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ ఎండి ఆరీఫ్ కార్యకర్తలు దీపక్ రాజ్ రాజేష్ బాపు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికై వినతి



**అక్షర విజేత: నిజాంపేట్ సర్కిల్ :** నిజాంపేట్ జిహెచచవతీతీచంసి లో276 వార్డులో గల పలు సమస్యల గురించి దోమల బెడద, రోడ్లపై గల గుంతలు, పాపయ్య కుంట సుందరీకరణ, శానిటైజేషన్ వర్క్స్ మరియు కుక్కల బెడదల గురించి కమిషనర్ ను కలిసి సమస్యలను కాలయాపన చేయకుండా త్వరితగతినా పూర్తి చేసి ప్రజలకు అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలనీ కాలనీ వాసులైనా మాజీ కార్పొరేటర్ రాఘవేంద్రరావు, విష్ణువర్ధన్ రావు, హేమంత్, వెంకయ్య మరియు సత్యనారాయణ తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ప్రమాదాలు జరగకుండా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ తగిన చర్యలు



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 20 ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దవాబు బ్రిడ్జి వద్ద ఇటీవల భారీగా కురిసిన వర్షాల కారణంగా కోతకు గురైన చోట ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న మినీ మేడారం జాతర ఉత్సవాలలో భాగంగా ప్రజలకు, భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ–రవీందర్ దంపతులు తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జి సమీపంలో కోతకు గురైన పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో జాలీలను ఏర్పాటు చేసి..ప్రమాదాలను అరికట్టేందుకు సర్పంచ్ దంపతులు చేసిన కృషిని అధికారులు, ప్రజలు అభినందిస్తున్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన

కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు

నియోజకవర్గ ఇన్చార్జ్ కాట

శ్రీనివాస్ గౌడ్





**అమీన్పూర్ అక్షర విజేత :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆరచవతీతీచస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆరచవతీతీచస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్?చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గ సమక్షంలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాట శ్రీనివాస్ గౌడ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని కలిసిన కావలి బుగ్గరాములు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని నగరంలోని తన నివాసంలో మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారగోని రాజయ్య గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ... కిషన్ సెల్ మండల అధ్యక్షులు రైతుల పక్షాన ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు రైతులకు వివరించి రైతులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. రైతులకు ఎల్లప్పుడూ కిసాన్ సెల్ నాయకులు అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారందరికీ రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుంది ఎవ్వరు నిరాశ చెందవద్దు అని అన్నారు.

## గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** రెబ్బేన మండలం గంగాపూర్లో గ్రామ పంచాయితీ సర్పంచ్ వెంకటేశం చారి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఐకేపీ మహిళలకు చీరలు అందజేశారు మహిళల సంక్షేమం ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ మహిళలకు ఉపయోగపడుతున్నాయని సర్పంచ్ తెలిపారు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచర్ ఇస్తారి వార్డు సభ్యులు వీవోఏ కవిత కాంగ్రెస్ నాయకులు ఐకేపీ ప్రతినిధులు పాల్గొన్నారు

## స్పీకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన యువ నాయకులు జోగు లాలయ్య





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాం గ్రామానికి చెందిన జోగు లాలయ్య కార్యకర్తలతో కలిసి శాసనసభవతి గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జోగు లాలయ్య మాట్లాడుతూ కొండపూర్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తామని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం పని చేస్తామని భవిష్యత్తులో కూడా పార్టీలో అనేక మందిని తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వార్డు మెంబెర్స్ జోగు లలిత, పట్లూరి సత్యమ్మ , కథల ఎల్లమ్మ, కథల శ్రీనివాస్, పుల్లారెడ్డి కొత్తపల్లి వెంకటయ్య, తుర్మామిడి యాదయ్య, రాములు,మానెమ్మ, కురువ రాములమ్మ,భీమమ్మ, కేశపల్లి నర్సింలు, ఆకుల రాములు గడ్డల శ్రీనివాస్, ఓగి, జోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





నిజాంసాగర్ అక్షర విజేత జనవరి 20 : కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ టీజీజేఎలచవతీతీచ మరియు రాజ్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్స్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పిట్లం గ్రామంలో నిర్వహించనున్న అయ్యప్ప స్వామి పుష్కర కుంభాభిషేక మహోత్సవానికి, అలాగే ఎంబురా రాచేశ్వర మందిరం నుంచి కొలనుపాక ఆది జగద్గురు రేణుకాచార్యుల వరకు నిర్వహించనున్న మహాపాదయాత్రకు ఎమ్మెల్యే అధికారికంగా ఆహ్వానించారు

## నాటుసారా తయారుచేసి అమ్మితే కఠినచర్యలు తప్పవు





### గుడుంబా స్థావరాలపై దాడి

అక్షరవిజేత,రాయికల్: ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామ శివారులోని మామిడితోటలో మంగళవారం కరీంనగర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.నాటు సారాను తయారుచేసిన,విక్రయించిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి,ఎస్సై మజీద్,హెడ్ కానిస్టేబుల్ జాన్, కానిస్టేబుళ్లు మహమ్మద్ మునవర్ గోరీ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు,బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు





### అంబులెన్స్ ఆలస్యం, ఢీ కొట్టిన కారులోని ఆసుపత్రికి తరలింపు

అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి : వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని ఎదుట్ల రోడ్డులో బైకు, కారు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్పేట్ నుండి ఏదుట్లకు బైక్ మీద వెళ్తున్న వ్యక్తి ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టడంతో బైకు అతనికి ముఖానికి తలకి తీవ్ర గాయాలై రోడ్డుమీద పడ్డాడు. బాటసారిలు అంబులెన్స్ కి ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చేవరకు సమయం పట్టేటట్లుంది అని స్థానికులు, కారు ఓనర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికులు, పోలీసులతో సహాయంతో కిందపడిన వ్యక్తిని యాక్సిడెంట్ అయిన కారులోని వనపర్తి ప్రభుత్వ దావకానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామస్థాయి అభివృద్ధి సర్పంచ్ ల బాధ్యత



### జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం అభివృద్ధి సర్పంచ్ ల బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, టిజిఐఆర్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ మాస్టర్ ట్రైనర్లు డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ హరికిషన్ లతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ సర్పంచ్ల శిక్షణలో భాగంగా నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు మొదటి విడత ఫిబ్రవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండవ విడత హాలో 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడవ విడత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు సర్పంచ్ లు పంచాయతీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని ప్రభుత్వ పథకాలు ఆర్థిక వ్యవస్థ పాలన విధానాలు నిబంధనలు నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు అధికారాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మల్లేశం శ్రీనివాస్ ప్రసాద్ మండల పంచాయతీ అధికారులు శ్రీనివాస్ సాయిరాం మండలాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో మంగళవారం నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై చర్చించారు. రాబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారిచేసారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలియజేసారు. అలాగే పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గేవ్ కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని తెలిపారు. పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీటు దాఖాలు చేయాలన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసు లతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసేలా కృషి చేయాలనన్నారు. గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహణ కల్పించాలనన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి https://www.cybercrime.ప్రశీజ. పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతు ఉండే లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహణ కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ, క్రయవిక్రయాల పైన, జూదం, పి.డి.యస్. రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారి పై ్రాణ యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జారిచేశారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి.బస్వారెడ్డి, నిజామాబాద్ ఎ.సి.పి రాజ వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర్ రావు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య, నిజామాబాద్ డివిజన్ సి.ఐలు, ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ జె.ఎ.సి.కార్యవర్గం ఎన్నిక



అక్షరవిజేత,రాయికల్ : రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడుకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు, సింగని శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్, కళ్ళెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి, కనికరపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల పాత్రికేయులు వాసవి రవి , నాగిరెడ్డి రఘుపతి,అన్నపురం లింబాద్రిగౌడ్,గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ ఖమ్మం గర్ల్స్--1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ లో ఐఐటీ --నీట్ ఉచిత కోచింగ్ ప్రవేశాలు




అక్షర విజేత ఖమ్మం : ఖమ్మం పట్టణంలో రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్--1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఐఐటీ --జె ఇ ఇ మరియు నీట్ ఉచిత సమగ్ర కోచింగ్? ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అఖిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళాశాలలో డిజిటల్ తరగతులు, టాప్ పబ్లికేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ద్వారా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరాల్లో ఈ కళాశాల నుండి ఎంబి బి ఎస్, నిట్ లు, ప్రముఖ ఇంజినీరింగ్ మరియు ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాలు, అలాగే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం, నాణ్యమైన భోజనం, ఉత్తమ విద్యా వాతావరణం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఖమ్మం మరియు కొత్తగూడెం జిల్లాలకు చెందిన ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఒకే ఒక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్--1 మాత్రమే ఉండటంతో సీట్లు పరిమితంగా ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో సీట్ల ఎంపీసీ: మైనారిటీ -- 30, నాన్ మైనారిటీ -- 10, బైపీసీ: మైనారిటీ -- 30, నాన్ మైనారిటీ -- 10 గా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రవేశాల కోసం స్క్రీనింగ్ పరీక్ష ఫిబ్రవరి 12న నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు వెబ్?సైట్ ద్వారా ఈరోజే ఆన్?లైన్?లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 91543 65017 నెంబర్ నందు మరియు రాపర్తి నగర్ కళాశాల నందు సంప్రదించి దరఖాస్తులు సమర్పించగలరని ప్రిన్సిపాల్ అఖిల ఒక ప్రకటనలో తెలియచేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన పెంచాల శ్రీలత



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని బీ ఆర్ ఎస్ పార్టీలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ఆధ్వర్యంలో ఎల్లమ్మగుట్ట 20వ డివిజన్?కు చెందిన పెంచాల శ్రీలత శ్రీనివాస్, పెంచాల వేణు, దినేష్ మహేష్ లు చేరారు.బీఆర్?ఎస్ పార్టీ నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి , మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , కె.ఆర్. సురేష్ రెడ్డి, సురేష్, వి.జి. గౌడ్, యెండాల ప్రదీప్, పార్టీ అర్బన్ అధ్యక్షులు సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. కాలి చరణ్, గుడుమల భాను, అరవింద్ లింగాల, బొండ్ల నాగేష్, శంకర్, బాలన్న, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కె. హరితను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఆసిఫాబాద్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్?గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన కె హరితను మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఆదివాసి జిల్లాగా గుర్తింపు పొందిన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల అమలు సంక్షేమ పథకాలు అర్హుల వరకు చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా ఆదివాసీల జీవనోపాధి విద్య వైద్య సదుపాయాలు రోడ్లు తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.సుగుణక్క వెంట నాయకులు గుండ శ్యామ్ కిషన్ గౌడ్ సుధాకర్ ఇందిర సుజియత్ మహ్మద్ బాలాజీ తదితరులు ఉన్నారు

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఐదుగురికి జైలు శిక్ష

### 11 మందికి జరిమానా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం మంగళవారం ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ఎదుట హాజరుపరిచారు. 11 మందికి ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 1,10,000 జరిమానా విదించగా వారిలో ఐదుగురికి పట్ల శ్రీకాంత్, బుక్య రామ్ కిరణ్, చిన్నోల కృష్ణ, గంగన్న గారి గోవర్ధన్ గౌడ్, మెగావత్ సుదల్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

# వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్ చేయూత



నీడ కోసం గొడుగుల పంపిణీ వర్షం వ్యక్తం చేసిన వీధి వ్యాపారులు

**అక్షర విజేత, తాండూరు :** రానున్న వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని తాండూర్ లయన్స్ క్లబ్ వీధి వ్యాపారులకు చేయూత అందించారు పెద్ద గొడుగులను పంపిణీ చేశారు.మంగళవారం



తాండూర్ పట్టణంలోని బస్టాండ్,వినాయక్ చౌక్, మల్లప్ప మడిగా, బాలాజీ మందిర్,రైల్వే స్టేషన్ రోడ్ ప్రాంతాల్లో 5చోట్ల రోడ్డుపై పాదరక్షలు కుట్టుకునే మొచి వారికి నీడ లేక ఇబ్బంది పడుతూ చిరువ్యాపారం చేసుకుంటున్న పరిస్థితిని చూసి మానవత్వం సేవాభావంతో లయన్స్ క్లబ్ తాండూరు మరియు నారాయణపేట ఆధ్వర్యంలో మొదటి విడత గొడుగులు ఇవ్వడం జరిగింది.ఈ



కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాండూరు అధ్యక్షులు శరనుబసప్ప, కార్యదర్శి మంకాల్ నటరాజ్,కోశాధికారి బి.గౌరీశంకర్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు సల్లా దామోదర్, ఓం ప్రకాష్ సోమని, ఆర్ డి సోని,జి. శివ కుమార్, ఎల్ . సంగప్ప, ధనుంజయ, వై. గోపాలకృష్ణ, అసద్ అలీ, వినోద్ జైన్, వై. బసనప్ప, కె. జయంత్.పాల్గొన్నారు

## అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16, 17, 37, 38, 39, 21, 44, 46 వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టి యు ఎఫ్ ఐ డి నిధుల కింద డివిజన్ కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యేకి ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## ఏదుల మండల రెవెన్యూ కార్యాలయంలో లంచం అడుగుతున్నారని ఫిర్యాదు

హ్యూమన్ రైట్స్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శంకర్ ప్రసాద్





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా ఏదుల మండల రెవెన్యూ కార్యాలయంలో. ప్రజలకు అందాల్సిన సేవల కోసం లంచాలు డిమాండ్ చేస్తున్నారని. హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శంకర్ ప్రసాద్. తాసిల్దార్ మల్లికార్జున్ కి సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మళ్లీ లంచాలు అడిగితే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## సీఎం కప్ 2025 టార్చ్ రిలే ర్యాలీ



**అక్షర విజేత, గణపురం:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ బొమ్మ నుండి అంబేద్కర్ బొమ్మ సెంటర్ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2025 టార్చ్ రిలే ర్యాలీ నీ ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐ ఎ ఎస్,ఎస్ సంకీర్త్ ఐ పి ఎస్ , అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాటారం, మాజీ ఏం పి పి పంథకానీ సమ్మయ్యతో కలిసి టార్చ్ నీ వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంపీడీవో, సి ఐ, నరేష్ , ఎస్ ఐ లుప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

కీతవారిగూడెంలో ఐద్వా జెండా ఆవిష్కరణ



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్?లోని ఆర్?టీసీ కళ్యాణ మండపంలో జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు సుందరి రమాదేవి పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న నిర్వహించనున్న బహిరంగ సభకు లక్షలాది మహిళలు తరలిరావాలని కోరుతూ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో సోమవారం ఐద్వా జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందరి రమాదేవి మాట్లాడుతూ మహిళల హక్కులు, సమస్యల పరిష్కారం, సమానత్వం కోసం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. మహిళలపై పెరుగుతున్న దాడులు, ఆర్థిక అసమానతలపై జాతీయ మహాసభల్లో విస్తృత చర్చ జరుగుతుందని చెప్పారు. ప్రతి మహిళ ఈ మహాసభల్లో భాగస్వామ్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు భూతం సరిత, పెండెం నాగజ్యోతి, గుండు లింగమ్మ, జుట్టు కొండ సుశీల, మిట్టపల్లి మహాలక్ష్మి, అమరగాని వెంకటమ్మ, ఆవుల సరోజన, ఎల్లావుల గంగ, మేరీగపద్మ, చిలకరాజు నారాయణమ్మ, ఎల్లావుల పిచ్చమ్మ, జ్యోతి, నాగమ్మ, నాగమణి, విజయ, రమణ తదితర మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాల న్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతా యని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచవతీచను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబ డిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాదమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నా రని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, ఫులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభను జయప్రదం చేయండి



గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే మహాసభ ఏర్పాటు

వాల్ పోస్టర్ను విడుదల చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు అనంతారపు వెంకటాచారి





**అక్షర విజేత ఖమ్మం :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే ఈనెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో 24వ మహాసభను నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే 24వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్పోస్టర్ను,బ్రోచర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెలలో ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఆర్.ఎం.పి,పి ఎంపిలకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం చేసుకొనేందుకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు.ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి కొంగలేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖమ్మం జిల్లా డీఎంహెచవతీచ డాక్టర్ రామారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డీఎంహెచవతీచ డాక్టర్ సైదులు, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు.ఈనెల 25న జరిగే మహాసభకు ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండ మణికుమార్,నారపోగు సుదర్శన్ నాయకులు ఐ వెంకటేశ్వర్లు బి భాస్కర్,రవి ప్రసాద్,రాజశేఖర్, నరసింహారావు,బి నాగేశ్వరరావు,తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాలలు ప్రపంచానికి ఆదర్శం మంత్రి ఉత్తమ్





**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలిచే విధంగా, ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ పాఠశాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. సుమారు 5 లక్షల 36 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2,500 మంది విద్యార్థులకు విద్యతో పాటు వసతి సౌకర్యాలు కల్పించే విధంగా ఆధునిక హంగులతో పాఠశాల భవనాలు, హాస్టళ్లు, సిబ్బంది నివాస గృహాలు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా ఇంగ్లీష్ మాధ్యమంతో పాటు కేంద్ర విద్యా ప్రణాళికను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గడ్డిపల్లి గ్రామానికి ఇంతటి విశిష్టమైన విద్యా సంస్థ రావడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని స్పష్టం చేశారు. తాను ప్రతి నెలా స్వయంగా పాఠశాల నిర్మాణాన్ని పరిశీలిస్తానని, ఇసుక, బిల్లులు తదితర సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ అధికారులను మంత్రి కోరారు. పాఠశాల నిర్మాణానికి అనుబంధంగా రూ.20 కోట్లతో మంజూరైన బీటీ డబుల్ రోడ్డును ఈ వేసవిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 79 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుమతి లభించిందని, వాటిలో 76 పాఠశాలలకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 2,500 మంది విద్యార్థులకు అవసరమైన హాస్టళ్లు, భోజనశాల, వంటశాల, సిబ్బంది నివాసాలు ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరానికి గడ్డిపల్లి పాఠశాల పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ హెచ్చరిక బోర్డు మాకు వర్తించదుగా.!









### హెచ్చరిక బోర్డులు.. ఆగని దమ్ము చక్రాల ట్రాక్టర్లు

**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను తారు రోడ్లపై నడుపుతుండడంతో రహదారులు దెబ్బతింటున్నాయి. రోడ్లపై దమ్ము చక్రాలు వాడరాదని. అతిక్రమిస్తే 5000 వేలు జరిమానా విధిస్తామంటూ హెచ్చరిక బోర్డులు ఉన్న డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఖమ్మం స్తంభాద్రి హాస్పటల్లో మొట్టమొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ







**అక్షర విజేత ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ మన స్తంభాద్రి హాస్పటల్లో విజయవంతంగా చేయడమైనది ఖమ్మం స్తంభాద్రి హాస్పిటల్లో ప్రముఖ సీనియర్ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోనే మొట్టమొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ పేషెంట్ పేరు పి కోటేశ్వరి వయసు 55 మొట్టమొదటి అత్యాధునిక సంవత్సరాలు పట్వారి గూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్ల జిల్లా కి సంబంధించిన పేషెంట్ కి సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. ఈ ఇంపోర్టెడ్ రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ రక్తస్రావం తక్కువనొప్పి త్వరితగతిన కోలుకోవటం వంటి అనేక లాభాలు చేకూరినట్లు డాక్టర్ అనిల్ కుమార్ మేదరమెట్ల తెలిపారు, లాభాపేక్ష లేకుండా ఆధునిక వైద్య సాంకేతికతను గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని లక్ష్యంతో ఈ సర్జరీని స్తంభాద్రి హాస్పిటల్లో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు మరియు డాక్టర్ గట్టినేని సురేష్ న్యూరో సర్జన్ డాక్టర్ డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర యూరాలజిస్ట్ డాక్టర్ పీర్ల హర్ష తేజ కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ సుమంత్ జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారి రోబోటేక్ ఇంపోర్టెడ్ నీ రిప్లేస్మెంట్ సర్జరీ చేసినందుకు ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై ఇటువంటి అత్యాధునిక ఇంపార్టెంట్ రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్స కోసం మహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యున్నత వైద్య సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని తెలిపారు రోగి ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని త్వరలో డిశ్చార్జ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు మహా నగరాలకు దీటుగా ఈ సర్జరీ నీ ఇక్కడ నిర్వహించినందుకు డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ తో పాటు స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందాన్ని పలువురు అభినందించారు

## కర్ల రాజేష్ కస్టడీ మరణంపై మంత్రి స్పందించాలి

### ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల డిమాండ్



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ చిలుకూరు మండల పోలీస్?స్టేషన్?లో చిత్రహింసలకు గురై కస్టడీ మరణానికి కారణమైన ఘటనపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాదిగ మంగళవారం గరిడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ, నవంబర్ 16న కర్ల రాజేష్ మరణించి రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎస్సైను సస్పెండ్ చేయకుండా జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. ఇదే కేసులో కోదాడ సీఐ ప్రతాప లింగంపై మాత్రం చర్యలు తీసుకోవడం వెనుక పక్షపాతం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. జిల్లా డీఎస్పీ, ఎస్పీ అండదండలతోనే ఈ నిర్లక్ష్యం కొనసాగుతోందని, దీనికి రాజకీయ నాయకుల మద్దతు ఉందని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థలో తప్పులను దాచిపెట్టే ప్రయత్నాలు కొనసాగితే వ్యవస్థపై ప్రజల విశ్వాసం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కర్ల రాజేష్ కస్టడీ మరణానికి బాధ్యులైన వారిపై హత్య కేసు, అట్రాసిటీ కేసు నమోదు చేసి, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఉపాధ్యక్షులు దూరే వినోద్, నకిరేకంటి రవి, పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, మచ్చ వేణు, మచ్చ ఆదాం, పిట్ట రేవంత్, మచ్చ గంగరాజు, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, పిట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పై చట్ట సవరణ చేయాలి



### ఆల్ ఇండియా జాక్టో

### వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి

**అక్షర విజేత ఖమ్మం:** విద్యాహక్కు చట్టం అమలు తేదీకిముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్ల లో టెట్ పాస్ కావాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వచ్చే నెల జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో టెట్పై చట్ట సవరణ చేయాలని ఆల్ ఇండియా జాక్టో వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణంలోని యస్టీయు భవన్లో జరిగిన సంఘ కార్య వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపుని వ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5న ఆల్ ఇండియా జాక్టో అధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్ను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభు త్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ నిర్లక్ష్యంతో ఇలాంటి తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. తీర్పు వచ్చి నాలుగు నెలలు అయినా, దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు ఈదే సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్తో పీఆర్సీ అమలు చేయాలని రాష్ట్ర సంఘ అధ్యక్షులు సదానందగౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డులు జారీ చేసి, సక్రమంగా అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ ఉద్యోగులకు 90 శాతం డీఏ ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ రూపొందించి, అన్ని రకాల పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల క్లియ రెన్స్ కోసం నెలకు రూ.1,500 కోట్లు కేటాయిం చాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శులు కరామత్ అలీ, శ్రీధర్?బాబు కార్యదర్శులు దొడ్డా వెంకటేశ్వరరావు, అల్తాఫ్, బోణాల వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు మాలిని, రాము, శ్రీకాంత్ మరియు మహిళా కార్యదర్శి జానకిరాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు అన్ని మండలాల అధ్యక్షకార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెడ్ క్వార్టర్ కార్యదర్శి కరుణాకర్ మరియు ఇతర జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అతిథులుగా పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి పూలమాలవేసి

## నివాళులర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





**అక్షర విజేత జనవరి 20 నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ కల్లోల గంగారాం మరణించిన విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈరోజు బిచ్కుందకి వెళ్లి కల్లోల గంగారాం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కల్లోల గంగారాం పార్టీకి మరియు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అన్నారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని,గంగారాం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

## కేంద్ర పథకాలతో గ్రామాల్లో అభివృద్ధి

### ఆకుల భిక్షమయ్య



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతోందని, ఉపాధి దినాలను 100 రోజుల నుంచి 120 రోజులకు పెంచడం హర్షణీయమని బీజేపీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల భిక్షమయ్య అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిధులతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇక కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మాటలు నమ్మే పరిస్థితి లేదని, ఇప్పటికైనా నిజాలు మాట్లాడాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంటే, వాటిని సక్రమంగా వినియోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు వంటగ్యాస్ కనెక్షన్లు, సహకార సంఘాలకు ఆర్థిక సహాయం, వైద్య, విద్య రంగాలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేసి మరిన్ని నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమయ్య, ఓన్ నేషన్ ఓన్ ఎలక్షన్ మండల కన్వీనర్ అనంతు గురువయ్య గౌడ్, సుందరి రమేష్, నర్సింగ్ నాగ సైదులు, కంపాటి రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవల్లి బస్ స్టాప్ లో శౌచాలయాలు కరువు

### ముఖ్యంగా మహిళలు వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు

### బస్టాండ్ లో ఎక్కడపడితే అక్కడ మలవిసర్జన



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని గల బస్ స్టాప్ లో మరుగుదొడ్ల సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్టాప్ లో ఎక్కడపడితే అక్కడ మలవిసర్జన చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆధునిక బస్సుల్లో వసతులు ఉన్న. బస్టాప్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహించాలని వారు కోరుతున్నారు.

## సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావు ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



**అక్షర విజేత ఖమ్మం :** ఎర్రుపాలెం నందు వారి స్వగృహంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మున్నూరు కాపు సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావును పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్ మరియు కనిశెట్టి నర్సయ్య తదితరులు.. రాజకీయంగా మరియు కుల సంఘంగా సుదీర్ఘ అనుబంధం వున్న నేపధ్యం వారిది.. వారి ఇంటికి వెళ్లి రాజకీయ మరియు సంఘం విషయాలు చర్చించి వారితో ఒక రెండు గంటలు గడిపటం జరిగింది.. వారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని సంఘం పనులలో మళ్లీ చురుకైన పాత్ర వహించాలని కోరారు.

## మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

### బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:** బీఆరచవతీతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆరచవతీతీచస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బీఆరచవతీతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కుటుంబానికి అండగా నిలిచిన సీఎంఆర్ఎఫ్ పథకం

### కాంగ్రెస్ నాయకులు పానుగంటి

### నరసింహ, విభుషన్ యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్.



**అక్షర విజేత, చిన్నంబావి :** రాష్ట్రంలో పేదల పక్షాన సీఎంఆరచవతీతీచఫ్ అండగా నిలుస్తుందనీ, ఆనారోగ్య బాధితులకు కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన చికిత్స కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం సీఎంఆరచవతీతీచఫ్, ఎలచవతీతీచసి పథకాలు విరివిగా అందజేస్తుందని కాంగ్రెస్ నాయకులు పానుగంటి నరసింహ, విభూషణ్ యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్ లు అన్నారు. మంగళ వారం చిన్నంబావి మండల కేంద్రంలో రత్నగిరి కాలనీ కి చెందిన ఎల్ల పోగుల శివప్రసాద్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి తండ్రి ఈశ్వరయ్యకు మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేయించిన 37500 రూపాయల సీఎంఆర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో అనారోగ్య బారిన పడిన నిరుపేదలకు నిత్యం అండగా నిలబడి సహాయ, సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విభూషణ్ యాదవ్, పానుగంటి నరసింహ, పానుగంటి బాల వెంకట్, కాకునూరు రామకృష్ణ అలియాస్ చిరంజీవి, పెరుమాళ్ళ శ్రీనివాస్, డి. చంద్రయ్య, పానుగంటి శ్రీనివాసులు, సుంకులు, మహేష్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.


# సీఎం కప్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి

ఎంపీడీవో విజయ్ కుమార్



**అక్షర విజేత: చిగురు మామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ క్రీడల నిర్వహణకై గ్రామస్థాయి, మండల స్థాయి పోటీల కార్యాచరణ ప్రణాళిక కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. విజయ్ కుమార్ ఆధ్వర్యములో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్,కోకో పోటీలను పురుషులు, మహిళలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్ వెబ్సైట్ లింకులో రిజిస్ట్రేషన్ చేయనుకోవాలన్నారు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు ఈనెల 21, 22 తేదీలలో క్లస్టర్ స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్లస్టర్ స్థాయి క్రీడలలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి,మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, సూపరిండెంట్ ఎండి. ఖాజా మొయినొద్దీన్, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి కే సమ్మయ్య, పీడీలు,పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు.

# రేవల్లి మండలంలోని పలు ప్రాంతాలకు నేడు విద్యుత్ సరఫరా అంతరాయం




**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్స్టేషన్లో 5 ఎం వి ఏ స్థానంలో 8 ఎం వి ఏ ఏర్పాటు చేస్తున్నందున నేడు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది. అది చెన్నారం సబ్ స్టేషన్ తో పాటు రేవల్లి సబ్ స్టేషన్ అలాగే బండరాయిపాకుల సబ్ స్టేషన్ లకు కూడా వర్తిస్తుంది. కావున విద్యుత్తు వినియోగదారులు అలాగే ప్రజలు అందరూ కూడా సహకరించగలరని ఏఈ ఆపరేషన్ రేవల్లి వారు కోరారు.

# దేవరకొండ లో బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలి



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ లో బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలని బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్ శర్మ ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం దేవరకొండ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంఘం సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు సంఘ భవనానికి సురభి కృష్ణమూర్తి శర్మ చంద్రశేఖర్ శర్మలు తమ వంతుగా విరాళం అందజేశారు ఈ సమావేశంలో సంఘం నాయకులు వైద్యుల కృష్ణమూర్తి శర్మ శ్రీనివాస్ శర్మ గంప శశి ప్రభాకర్ శర్మ నరహరి రావు వెంకట్రావు శర్మ తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల ముందే కరాటే కళ్యాణిపై దాడి యత్నం

దాడి చేసిన బెట్టింగ్ యాప్ నిర్వాహకులను అరెస్ట్ చేయాలని పోలీసులకు ఫిర్యాదు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంగరకలన్ సమీపంలోని ఓ విల్లాలో బెట్టింగ్ యాప్ నిర్వాహకులు బెట్టింగ్ నిర్వహిస్తున్నారని కరాటే కళ్యాణి 14 వ తేదీన కాస ప్రవీణ్, సిద్ధమోని నరేందర్ అనే వ్యక్తులపై పంజాగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేశానని తెలిపారు. టీటీడీ దేవాలయ, బల్కంపెట్ ఎల్లమ్మ ఆలయంలో 199, 299 రూపాయలకే పర్చునర్ కార్ వస్తుందని లక్కీ డ్రా తిస్తున్నామని బెట్టింగ్ యాప్ లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాసు ప్రవీణ్, నరేందర్ ను నిలదీసినందుకు నాపై దాడి చేశారని ఆరోపణలు.. నేడు డ్రా తీస్తామని చెప్పరని పంజాగుట్ట పోలీసులు, తమ బంధువులతో కలిసి బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అడ్డుకోవడానికి వెళ్తే ఉద్దేశపూర్వకంగా ముఠా సభ్యులు తమపై బంధువులపై దాడి చేశారని తెలిపారు. ఈ విషయంపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని అన్నారు, బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. బెట్టింగ్ నిర్వహించే నిర్వాకుల అందరిపై పోలీసులు చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు.

# సీఎం కప్ 2026 గ్రామపంచాయతీ స్థాయి క్రీడలు ప్రారంభం









**అక్షర విజేత,గణపురం:** గణపురం క్లస్టర్ గ్రామాలైన గణపురం,బుర్రకాయల గూడెం, బుద్ధారం, సీతారాంపూర్, కొండాపూర్, ధర్మారావుపేట్, గాంధీనగర్, మైలారం, నగరంపల్లి గ్రామాలలోని క్రీడాకారులందరికి జెడ్పిహెచచవతీతీచస్ గణపురం పాఠశాల ఆవరణలో క్రీడాకారులు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు.బుధవారంచెల్పూర్ క్లస్టర్ గ్రామాలైన చెల్పూర్ ,బసవరాజు పల్లి, అప్పయ్యపల్లి, గొల్లపల్లి, లక్ష్మారెడ్డి పల్లి, వెంకటేశ్వర్ల పల్లి, కరకపల్లి, పరశురాం పల్లి గ్రామాలలోని క్రీడాకారులు జడ్పిహెచచవతీతీచస్ చెల్పూర్ నందు తేదీ 21/01/2026 నాడు కబడ్డీ ,ఖో ఖో, వాలీబాల్, ఫుట్బాల్, యోగ, అథ్లెటిక్స్ క్రీడల యందు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను తమ ఆధార్ కార్డు, ఫోటోతో పాల్గొనే క్రీడాంశాలలో ఆన్లైన్లో హ్ట్ట్జూం://య్స్త్ర్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా గణపురం మండల ఎంపీడీవో భాస్కర్ తెలియజేశారు.ఈరోజు గణపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోనిర్వహించిన క్రీడలకు జిల్లా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, గణపురం మండల ఎంపీడీవో, ఎంఈఓ, గణపురం గ్రామ సర్పంచ్ రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, పసునూటి శంకర్ ,పీడీలు సరిత, సాంబరాజు, గఫూర్, కళ్యాణి,పీఈటీలు,గణపురం క్రీడాభిమానులు పాల్గొని ఈ క్రీడలను ప్రారంభించారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు



రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ

ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి





**అక్షర విజేత ఖమ్మం:** స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిభట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు.

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ**

రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఖమ్మం పోలీస్ కమిషనర్?కు బిఆరచవతీతీచస్ ప్రతినిధి బృందం ఫిర్యాదు.







**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆరచవతీతీచస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు బిఆరచవతీతీచస్ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విద్వేషపూరిత, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులుతో కూడిన ప్రతినిధి బృందం ఈరోజు ఖమ్మం పోలీస్ కమిషనర్?ను కలిసి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదును అందజేసింది. గత జనవరి 18న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, బిఆరచవతీతీచస్ పార్టీని వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలని, గ్రామాల్లో బిఆరచవతీతీచస్ దిమ్మలను కూల్చివేయాలని బహిరంగంగా పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే కాదని, ఇవి ప్రత్యర్థి పార్టీపై భౌతిక దాడులను ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి "పాతిపెట్టాలి", "కూల్చివేయాలి" వంటి హింసాత్మక పదజాలాన్ని వాడటం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడే అవకాశం ఉందని, ఇది రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు దారితీస్తుందని బిఆరచవతీతీచస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఒక రాజకీయ పార్టీని భౌతికంగా తుడిచిపెట్టాలని పిలుపునివ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నమని ప్రతినిధి బృందం పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో మరియు అభివృద్ధిలో చారిత్రాత్మక పాత్ర పోషించిన కేసీఆర్ పై విద్వేషాన్ని వెళ్లగక్కడం, లక్షలాది మంది పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతీయడమేనని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ రెచ్చగొట్టే ప్రసంగంపై తక్షణమే ఎఫ్ ఐ ఆర్ ఫైర్ నమోదు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ బిఆరచవతీతీచస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాస్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు సద్దాం షేక్, సర్పంచ్ ఆర్మీ రవి, బలుసు మురళీ కృష్ణ, మొహమ్మద్ రఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తూ అక్రమ వెంచర్ ఏర్పాటు



ప్లాట్లు కొని మోసపోవద్దని గద్దగూటి పెద్ద ఎల్లయ్య కుటుంబ సభ్యుల హెచ్చరిక










**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో రైతులను మోసం చేస్తూ, ప్రొటెక్టెడ్ టెనెన్సీ పి టి భూములపై అక్రమంగా వెంచర్ నిర్మాణం జరుగుతోందని రైతులు గద్దగూటి కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వెంచర్?లో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని వారు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు.పీటి హక్కులు ఇంకా చట్టపరంగా పరిష్కారం కాని భూముల్లో, రైతుల అనుమతి లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేసేందుకుప్రయత్నాలుజరుగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ వెంచర్?ను తక్షణమే నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మార్వో. అలాగే ఆర్డీవో పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇవ్వడం జరిగింది. కంప్లీట్ ఇచ్చి మూడు నెలలు అయినా రెవెన్యూ వివిధ శాఖల అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులకు మోసం చేస్తూ వెంచర్ పేరు మార్చి రైతులపై అక్రమంగా కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు ఈ వెంచర్ లో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతోనే అక్రమ నిర్మాణాలు రైతుల ఆరోపణల ప్రకారం, రెవెన్యూ అధికారులు ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల సహకారంతోనే ఈ అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ కాస్ర, పహాణిల రికార్డులను పక్కనపెట్టి, భూమి విస్తీర్ణం పెరిగినా సరే ఏ రికార్డులు పరిశీలించకుండా కళ్ళు మూసుకొని అనుమతులు ఇస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు.సర్వే నంబర్ 377లో భూమి విస్తీర్ణం పెరిగినా చర్యలు లేవు సర్వే నంబర్ 377లో పూర్వ కాస్ర, పహాణిలా రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 19.07 గుంటలు మాత్రమే కాగా, ప్రస్తుతం అది 23.21 గుంటలుగా పెరిగినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెంచర్ అనుమతులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంచర్ పేరు మారుస్తూ అక్రమ వెంచర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం గతంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ, ప్రభుత్వ అధికారులు కోర్టులను తప్పుదారి పట్టించేందుకు ఈ భూమిలో కాంక్రీట్ ఇన్ఫ్రా, జెబి ఇన్ఫ్రా పేర్లతో అక్రమ నిర్మాణాలు ప్రారంభించారని, ఇప్పుడు అదే భూమిలో భువన్ ఇన్ఫ్రా అనే కొత్త పేరుతో మళ్లీ అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు ప్రయత్నం జరుగుతోందని రైతులు తెలిపారు.పి టి రైతుల సమస్య పరిష్కారం అయ్యాకే వెంచర్ పనులు ఇప్పటికైనా అసలైన ప్రొటెక్టెడ్ టెనెన్సీ రైతుల సమస్య పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే వెంచర్ పనులు ప్రారంభించాలని రైతులు స్పష్టం చేశారు. రైతుల హక్కులను కాపాడాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని వారు కోరుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి, రెవెన్యూ రికార్డులు చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గద్దగూటి పెద్ద ఎల్లయ్య వారసులు మహేందర్, హరికృష్ణ, నరేష్, సరమ్మా, యాదమ్మ, మున్నమ్మ తదితరులు పాల్గొన్నారు..

# కాప్రాలో బైరి నవీన్ గౌడ్ బర్త్ డే సందర్భంగా రక్తదాన శిబిరం





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి** : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని ఎల్లారెడ్డి గూడ లోని బొడ్రాయి వద్ద బైరి నవీన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాప్రా డివిజన్లో మంగళవారం టీమ్ బీఎల్?ఆర్ ఢ బీఎన్?జీ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముడిగొండ కాశీనాథ్ సమన్వయంతో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువత, స్థానికులు పాల్గొని భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 150 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు.అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో టీమ్ బీఎల్?ఆర్ ఢ బీఎన్?జీ యువసేన సభ్యులు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ గాఫూర్, స్నేహ, వెంకట్, రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాల్గొన్న రక్తదాతలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# ఆగ్రహం పాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర రివ్యూ మీటింగ్.. పరకాల ఎమ్మెల్యే రేవూరి





**అక్షర విజేత- హనుమకొండ/ ఆగ్రహం పహాడ్ :** ఆగ్రహం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై మంగళవారం ఆత్మకూరు మండలం ఆగ్రహం పాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే లక్షాధిమంది భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన పనులను శాఖల వారిగా ఎమ్మెల్యే అధికారులను అడిగితెలుచుకున్నారు. జరుగుతున్న పనులను స్వయంగా అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో జరిగిన జాతర కంటే భిన్నంగా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇది మన ఇంటి పండుగని పెరుగుతున్న భక్తుల అవసరాలకు తగ్గట్టుగా వసతి సౌకర్యాలు పెంచుతున్నామని అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో జాతరకు వచ్చే భక్తులు ఏలాంటి ఇబ్బంది లేకుండా జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తృతీయ వార్షికోత్సవం పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




**అక్షర విజేత మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని చిల్కానగర్ డివిజన్ బ్రహ్మంగారి గుట్ట, పై స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి.మంగళవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి రచించిన కాలజ్ఞానం ప్రజలకు మంచి చెడు, ధర్మాధర్మాల మధ్య తేడా తెలియజేసే గ్రంథంగా ప్రసిద్ధి చెందింది. ఆయన కేవలం భవిష్యత్తు చెప్పినవాడు కాదు, ప్రజలను మంచి మార్గంలో నడిపించిన మార్గదర్శకంగా నిలిచాడని.ఆయన బోధనలు నేటికీ మన జీవితాలకు మార్గదర్శకంగా ఉన్నాయి. నిజాయితీగా జీవించడం, ఇతరులకు సహాయం చేయడం, భక్తి మరియు క్రమశిక్షణతో ఉండడం --- ఇవే స్వామి చూపిన ముఖ్యమైన మార్గాలు. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్,ఆగం రెడ్డి ,అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ , నారోజు రాధాకృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, ఉపాధ్యక్షులు గండికోట గణేష్, బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్, సౌదారపు శివ ,జగదీష్ ముదిరాజ్ ,దేవిడ్ ,కిరణ్, ఫహీం, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విలీనం అయ్యే వరకు నా పోరాటం ఆగదు-ఎమ్మెల్యే శ్రీగణేష







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసే వరకు తన పోరాటం ఆగదని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. బిజెపీ ప్రభుత్వం బోర్డుకు ఎన్నికలు నిర్వహించకుండా, విలీనం చేయకుండా 2020 నుంచి నామినేటెడ్ వ్యవస్థతో కంటోన్మెంట్ ప్రజల పై పెత్తనం చేతుందన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ,స్థానిక ప్రజల హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. బిజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా..కార్ఖానాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టారు. తొలిరోజు దీక్షా శిభిరానికి కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షులు వి.హన్మంత రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత రావు, తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు ఏపూరి సోమన్న సంఘీభావం తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తనకు సంఘీభావం తెలిపిన నాయకులకు ప్రజల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ రిలే నిరహార దీక్షలో నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, మేధావులు, కుల సంఘాలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజరాజేశ్వరి టౌన్? షిప్ సమస్యలపై వినతి

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ని భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లేఖను సమర్పించి, రాజరాజేశ్వరి టౌన్?షిప్?లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అలాగే ఓల్డ్ బోయినిపల్లి డివిజన్?లో గత ఇరవై సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని విఠల్ ఎంక్లేవ్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వెలగని వీధిదీపాలు, చిన్న వర్షానికే పొంగిపొర్లుతున్న మురుగునీటి కాలువలు, అభివృద్ధి లేని బస్తీ రోడ్లు, బోయినిచెరువు సుందరీకరణ పేరుతో దుర్గంధం వెదజల్లుతున్న పరిస్థితి, గుర్రం డెక్క తొలగించకపోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్?ను స్వయంగా పరిశీలించాలని కోరగా, జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, నల్లోళ్ల శేఖర్, మహేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేస్తాం కిచ్చనగారి లక్ష్మారెడ్డి

వీధి వీధినా కాంగ్రెస్ సైన్యం త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలు

కార్యకర్తలు రాజకీయంగా ఎదగాలి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల నాయకులతో లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారి చెప్పారు. ఎస్సీ , ఎస్టీ, బిసి , మైనార్టీ వర్గాలకు వచ్చే జెడ్పీటీసీ / ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని... అందుకు సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి,పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి పూర్తి చేయండి.. ఎమ్మెల్యే రేవూరి



**అక్షర విజేత- పరకాల/ హనుమకొండ బి** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఎమ్మెల్యే రేవూరి అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో పరకాల పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను డ్రైనేజీని మంగళవారం పలు కాలనీలలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని తన సంకల్పం అని, టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో పరకాల పట్టణంలో చేపడుతున్న డ్రైనేజ్, రోడ్ల నిర్మాణంతో పరకాల పట్టణం నగర వాతావరణం ఉండేలా తన సంకల్పమని అన్నారు. గత పాలనలో వెనుకబడిన పరకాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల సహకారంతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పరకాల పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు జరుగుతున్నాయని అన్నారు.

# రాజకీయ జీవం బీజేపీ పెట్టిందే- భానుక మల్లికార్జున్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు రాజకీయ జీవం పోసింది బీజేపీ అని బోర్డు నామినేటెడ్ సభ్యులు నర్సింగ్ మల్లికార్జున్ వెల్లడించారు. ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడే బాధ్యత భారతీయ జనతా పార్టీదని ఆమె స్పష్టం చేశారు. విలీనం కోసం రిలే దీక్ష చేపట్టిన మీరు గతంలో ఎంపీ గా రేవంత్ హయాంలో నామినేటెడ్ పదవి పొందగిస్తున్నా ఎందుకు నోరుమెదప లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి దర్నాల పేరుతో రాజకీయం చేయడం సరికాదన్నారు. ప్రజలకు అందించాల్సిన తాగునీరు విషయంలో స్పందించాలని, ఎలివేటర్ కారిడార్ నిర్మాణంతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం నుండి సాయం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము నుండి రావలసిన టిపిటి బకాయిలను వెంటనే విడుదల చేసే లాగున ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అయ్యా నిధులు వచ్చేవరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలో కూర్చుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. స్థానిక ప్రజల పైన ప్రేమను మాటల్లో కాకుండా చేతుల్లో చూపించి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు మద్దతు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఫోన్ ట్యాపింగ్ అక్రమ కేసు విచారణను వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మద్దతుగా కూకట్పల్లి బీఆర్?ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొని హరీష్ రావుపై రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి విచారణలు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ఈ నిరసనలో బీఆర్?ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని హరీష్ రావుకు అండగా నిలిచారు.

# వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్స్? చూడండి ఎలా ఉన్నాయో! ఓ ప్రయాణికుడి ఫస్ట్? రివ్యూ..





సాధారణంగా రైళ్లలో ఇచ్చే దుప్పట్ల పరిశుభ్రతపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు, భారతీయ రైల్వే వినూత్న రీమూవబుల్ బ్లాంకెట్ కవర్?ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ప్రయాణికులకు శుభ్రమైన దుప్పట్లు అందుబాటులో ఉంటాయి. ఆ విధంగా వందే భారత్? స్లీపర్? రైళ్లలో తీసుకొచ్చిన కొత్త రకమైన బ్లాంకెట్లపై ఓ ప్రయాణికుడు చేసిన రివ్యూ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్? స్లీపర్? రైలును ప్రారంభించారు. కోల్?కతా -- గౌహతి మధ్య నడిచే రైలును ప్రధాని లాంచ్? చేశారు. భారతీయ రైల్వేలో ఎంతో ప్రత్యేకంగా నిలిచేలా ఈ వందే భారత్? స్లీపర్? రైలును రూపొందించారు. ముఖ్యంగా రాత్రిపూట, సుదూర ప్రయాణాల కోసం దీన్ని తీసుకొచ్చారు. సీటింగ్-ఓన్లీ కోచ్?లతో చిన్న ప్రయాణాలపై దృష్టి సారించిన మునుపటి వందే భారత్ సేవల మాదిరిగా కాకుండా, ఈ వెర్షన్ ఎయిర్ కండిషన్డ్ స్లీపర్ బెర్త్?లతో తీసుకొచ్చారు. రాత్రిపూట రైలు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ రైళ్లలో మరో ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. అదే రీమూవబుల్? బ్లాంకెట్?. సాధారణంగా రైళ్లలో రాత్రి వేళ సుదూర ప్రాణాలు చేసే వారికి ఇండియన్? రైల్వేస్? బ్లాంకెట్స్? అందజేస్తుంది. కానీ అనేక సందర్భాల్లో అవి మురికిగా ఉంటున్నాయని, వేరే వాళ్లు వాటిన బ్లాంకెట్లను తనకు ఇస్తున్నారని అనేక మంది ప్రయాణికులు ఫిర్యాదు చేసేవారు. ఇప్పుడు ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని వందే భారత్? స్లీపర్?లో డిఫరెంట్? ఐడియాతో ఇండియన్? రైల్వే ముందుకొచ్చింది. బ్లాంకెట్?ను ఓ అందమైన క్లాత్? కవర్?లో వేసుకొని హాయిగా కప్పుకోవచ్చు. ఆ బ్లాంకెట్? కవర్? ప్రతి ప్రయాణికుడికి కొత్తది ఇస్తారు. సో.. వాడిని బ్లాంకెట్? ఇస్తున్నారనే ఫిర్యాదులు ఇకపై రావు. అలాగే ఏదైతే మెయిన్? బ్లాంకెట్? ఉందో అది మురికి అవ్వదు. ఎందుకంటే దానిపై ఈ క్లాత్? కవర్? ఉంటుంది కనుక. అయితే. వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్? ఎలా ఉంది అనే విషయంపై ఓ ప్రయాణికులు మొట్టమొదటి రివ్యూ ఇచ్చాడు. ఇంతకీ అతను దాని గురించి ఏమన్నాడంటే.. హౌరా -- కామాఖ్య (గువహతి) మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ మార్గంలో ప్రయాణిస్తున్న సుకాంత్ షా అనే వ్యక్తి ఓ రీల్? షేర్? చేశాడు. రైలులో తనకు లభించిన దుప్పటిని చూపిస్తూ, అది సాధారణ దుప్పటి కంటే భిన్నంగా ఉందని అన్నాడు. దీనికి నీలం-ఆకుపచ్చ డిజైన్ ఉంది. ఉపయోగించిన దుప్పట్లు ఇస్తున్నారనే ప్రయాణీకుల ఫిర్యాదుల సమస్యను పరిష్కరించడానికి భారతీయ రైల్వేలు దుప్పటి కవర్లను అందిస్తున్నాయని అతను తెలిపాడు. దుప్పటి కవర్?పై నార్తర్న్ ఫ్రాంటియర్ రైల్వే (చీఖీ=) అధికారిక లోగో కూడా ఉందని అతను చూపించాడు. ఈ దుప్పటి కవర్లు రీమూవ??? చేయవచ్చు, శుభ్రపరచడానికి ఈజీగా ఉంటుంది. ఇవి వందే భారత్ ప్రయాణీకుల కోసం ప్రీమియం లినెన్ కిట్?లో భాగంగా వస్తాయని తెలిపాడు. ఇందులో కవర్?తో కూడిన దిండు, బెడ్?షీట్, హ్యాండ్ టవల్ కూడా ఉంటాయి. మొత్తానికి వందే భారత్? స్లీపర్?లోని బ్లాంకెట్? సౌకర్యాలు ప్రయాణికులను సంతృప్తి పరిచేలా ఉన్నాయన్న మాట.

# ఈ 4 ప్రభుత్వ బ్యాంకుల్లో కారు కోసం చౌకైన రుణాలు.. నాలుగేళ్లకు రూ.12 లక్షల రుణానికి EMI ఎంత?




దీుఅఎ ఝుతీ ాశీఝుఅ: చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే దగ్గర తగినంత డబ్బు లేకపోవడం. మీరు కారు కొనాలంటే ప్లాన్ చేస్తుంటే ఈ నాలుగు ప్రభుత్వ బ్యాంకులుతక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయి.. మీరు కొత్త కారు కొనడానికి రూ.12 లక్షల రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, అలాగే అతి తక్కువ జువీ× రేట్లు ఉండాలనుకుంటే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇప్పటికీ అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. అనేక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు జనవరి 2026లో 7.40% నుండి ప్రారంభమయ్యే పోటీ కార్ లోన్ వడ్డీ రేట్లను అందించాయి. ముఖ్యంగా మంచి క్రెడిట్ స్కోర్?లు ఉన్న కస్టమర్లకు. ఈ తక్కువ వడ్డీ రేటు మీ నెలవారీ జువీ×ని తగ్గించడమే కాకుండా మీ మొత్తం వడ్డీ చెల్లింపును గణనీయంగా తగ్గిస్తుంది. ఈ బ్యాంకుల నుండి ప్రస్తుత రేట్లను తెలుసుకుందాం.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్:**

ప్రభుత్వ రంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రస్తుతం సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేటుతో కొత్త కారు రుణాన్ని అందిస్తోంది. ఈ రుణాన్ని 84 సమాన నెలవారీ వాయిదాలలో తిరిగి చెల్లించవచ్చు. ఈ రుణం జీవిత భాగస్వాములు, కొడుకులు, కుమార్తెలు, తండ్రులు, తల్లులకు అందుబాటులో ఉంది. (తండ్రి, తల్లి ఆదాయాన్ని జోడించి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించవచ్చు).

**కెనరా బ్యాంకు:**

మీరు కెనరా బ్యాంక్ నుండి వాహన రుణం కోసం చూస్తున్నట్లయితే మీకు 7.95% వార్షిక వడ్డీకి కారు రుణం అందిస్తోంది. ఈ బ్యాంక్ నుండి కారు రుణాలపై గరిష్ట పరిమితి లేదు. కొత్త వాహనాలకు 90% వరకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది. ముందస్తు చెల్లింపు జరిమానా లేదు. అంతేకాకుండా సెకండ్? హ్యాండ్? వాహనాలకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రస్తుతం 7.50 శాతం నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుకు కార్ లోన్?లను అందిస్తోంది. మీకు అద్భుతమైన జ×దీ×ూ స్కోరు ఉంటే, ఇతర అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మీరు ఈ సరసమైన రేటుకు కార్ లోన్ పొందవచ్చు. కొత్త ఫోర్ వీలర్ కొనుగోలు చేయడానికి రుణాల కోసం, మీరు ప్రాసెసింగ్ ఫీజుగా ఫ్లాట్ రూ.1,000, +ూ చెల్లించాలి.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం కొత్త కార్ల కొనుగోళ్లకు 7.60% నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుతో రుణాలను అందిస్తోంది. వడ్డీ రేటు రోజువారీ తగ్గింపు బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. మీరు రుణ మొత్తంలో 0.25 శాతం వరకు ప్రాసెసింగ్ రుసుము చెల్లించాల్సి రావచ్చు. ఇది రూ.2,500 నుండి రూ.10,000 వరకు ఉంటుంది. మీరు ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేస్తుంటే వర్తించే ప్రాసెసింగ్ రుసుముపై మీకు 50% తగ్గింపు లభిస్తుందని బ్యాంకు తెలిపింది.

**4 సంవత్సరాలకు రూ. 12 లక్షల EMI:**

మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 4 సంవత్సరాల కాలానికి 7.50 శాతం ప్రారంభ వడ్డీ రేటుతో కారు రుణం తీసుకుంటే మీ నెలవారీ జువీ× రూ.29,014.68 అవుతుంది. ఈ లెక్కింపు ఆధారంగా మీరు ఈ రుణంపై వడ్డీగా రూ.1,92,704.75 చెల్లిస్తారు, ఫలితంగా బ్యాంకుకు మొత్తం రూ.13,92,704.75 చెల్లిస్తారు.

# బంగారం ధరలపై బ్యాడ్?న్యూస్.. మళ్లీ ధరలు పైపైకి.. ఈ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే..?



అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చితి, దేశాల మధ్య ఉద్రిక్తతల క్రమంలో ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. మంగళవారం గోల్డ్ రేట్లు స్వల్పంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మంగళవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. సోమవారం నుంచి ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. గత వారంలో ఏకంగా రూ.3 వేలు పెరిగిన గోల్డ్ రేటు.. ఈ వారంలో కూడా హైక్ అవుతూనే ఉంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు షాక్?కు గురవుతున్నారు. నిన్న బంగారం ధర రూ.2 వేల మేర పెరగ్గా.. మంగళవారం కూడా పెరుగుదలను నమోదు చేశాయి. ఇవాళ స్వల్పంగానే బంగారం ధర పెరిగింది. దీంతో కొనుగోలుదారులు కాస్త ఊరట చెందుతున్నారు. జనవరి 20వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఒక్కసారి చూద్దాం.

**గోల్డ్ రేట్లు ఇవే..**

హైదరాబాద్?లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.1,46,240గా ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.10 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,34,060 వద్ద కొనసాగుతోంది. సోమవారం దీని ధర రూ.1,34,050 వద్ద స్థిరపడింది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,46,250గా ఉండగా..

**22 క్యారెట్ల బంగారం ధర రూ.1,34,060గా ఉంది.**

ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రేటు రూ.1,46,740 వద్ద కొనసాగుతోంది.

సోమవారం ఈ ధర రూ.1,46,730 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,34,510గా ఉండగా.. నిన్న దీని ధర రూ.1,34,500 వద్ద స్థిరపడింది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోండగా.. 22 బంగారం ధర రూ.1,34,060 వద్ద స్థిరపడింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,400 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,34,210 వద్ద కొనసాగుతోంది

**వెండి ధరలు ఇలా..**

ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.3,05,100 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.3,05,000 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే ఈ ధర రూ.100 పెరిగింది.

హైదరాబాద్?లో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.3,18,000 వద్ద స్థిరపడింది.

చెన్నైలో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోండగా.. బెంగళూరులో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

# మీరు నెలకు రూ.2000 డిపాజిట్? చేస్తే మెచ్యూరిటీ తర్వాత ఎంత వస్తుందో తెలుసా?



ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.. పోస్ట్ ఆఫీస్ సాధారణ ప్రజల కోసం అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనది నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా. భారత ప్రభుత్వం మద్దతుతో ఈ పోస్ట్ ఆఫీస్ =ణ పథకం క్రమశిక్షణ కలిగిన, సురక్షితమైన పొదుపు ఎంపిక. ఇది హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే కొంతకాలం పాటు గణనీయమైన మూలధనాన్ని నిర్మించవచ్చు.

**ఆ పథకం ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం అనేది నెలవారీ పెట్టుబడి పథకం. దీనిలో మీరు ప్రతి నెలా 5 సంవత్సరాల (60 నెలలు) కాలానికి స్థిర మొత్తాన్ని జమ చేస్తారు. ఈ డిపాజిట్ త్రైమాసిక చక్రవడ్డీని సంపాదిస్తుంది. తక్కువ-రిస్క్, స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఈ పథకం మార్కెట్-లింక్డ్ కాదు. అందుకే ఇది స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. చీ=×లు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) ప్రస్తుతం ఈ పథకం కింద ఖాతాలను తెరవడానికి అనుమతి ఉందని గుర్తుంచుకోండి.

**పథకం ముఖ్య లక్షణాలు:**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం ప్రస్తుతం సంవత్సరానికి 6.7% వడ్డీ రేటును అందిస్తుంది (త్రైమాసికంగా కలిపి). పెట్టుబడి కాలం 5 సంవత్సరాలు (60 నెలలు). మీరు నెలకు రూ.100తో (రూ.10 గుణిజాలలో) పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. గరిష్ట మొత్తం పరిమితి లేదు. మీరు నగదు, చెక్ లేదా ఆన్?లైన్ బదిలీ ద్వారా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. ఇంకా మీరు ఒకేసారి 5 సంవత్సరాల వరకు వాయిదాల చెల్లింపులు చేయవచ్చు. మీరు మీ పొదుపు ఖాతాను కూడా లింక్ చేయవచ్చు. మీ నెలవారీ వాయిదాను స్వయంచాలకంగా డెబిట్? అవుతుంది.

**పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ ఖాతాను ఎవరు తెరవగలరు?**

ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**నెలకు రూ.2000 పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే రాబడి:**

పోస్ట్ ఆఫీస్ =ణలపై వడ్డీ త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ అందుతుంది. అంటే ప్రతి మూడు నెలలకు వడ్డీ జోడించడంతో అసలు మొత్తం పెరుగుతుంది. మీరు 5 సంవత్సరాల పాటు ఈ పథకంలో నెలకు రూ.2,000 జమ చేస్తే, పోస్ట్ ఆఫీస్ =ణ కాలిక్యులేటర్ ప్రకారం, మీరు చివరికి రూ.22,732 రాబడిని అందుకుంటారు. గణన ఆధారంగా మీరు 60 నెలల్లో మొత్తం రూ.1,20,000 కూడబెట్టుకుంటారు. అంటే మీరు చివరికి రూ.1,42,732 మొత్తం కార్పస్?ను అందుకుంటారు.

# ట్యాక్స్? పేయర్లకు గుడ్?న్యూస్?..! వాటిలో మార్పు.. ఏప్రిల్? 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం?




ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ 2026 కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో మార్పులు, మధ్యతరగతికి ఉపశమనంపై అంచనాలున్నాయి. ప్రభుత్వం కొత్త పన్ను విధానంపై దృష్టి సారించింది, దీనిని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నంలో భాగంగా 2025లో రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా చేసింది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 2026 కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో కచ్చితంగా మార్పు ఉంటుందని ట్యాక్స్? పేయర్లు ఆశగా ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీతాలు, మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులు పన్ను శ్లాబులలో ఏదైనా మార్పును తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**కొత్త పన్ను విధానం?**

ఆర్థిక మంత్రి ఆదాయపు పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, మరింత పారదర్శకంగా మార్చడంపై దృష్టి పెట్టారు. కేంద్ర బడ్జెట్ 2020లో ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చింది. ఇది పన్ను చెల్లింపుదారులకు తక్కువ పన్ను రేట్లకు బదులుగా తగ్గింపులు, మినహాయింపులను వదులుకునే అవకాశాన్ని కల్పించింది. సరళమైన మార్గాన్ని ఇష్టపడే, పెట్టుబడుల ద్వారా పన్నులను ఆదా చేసే సంక్లిష్ట ప్రక్రియ ద్వారా వెళ్లకూడదనుకునే పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడం ఈ చర్య లక్ష్యం. అదనంగా కాలక్రమేణా కొత్త పాలనను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆ విషయంలో కేంద్ర బడ్జెట్ 2025 ఈ దిశలో ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. 2025 కేంద్ర బడ్జెట్?లో కొత్త పన్ను విధానంలో సంవత్సరానికి రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుందని ప్రకటించడం ద్వారా ప్రభుత్వం మధ్యతరగతికి భారీ ఉపశమనం కల్పించింది. దానితో పాటు పన్ను స్లాబ్?లను సవరించడం ద్వారా ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 4 లక్షలకు పెంచారు. అదనంగా జీతం పొందే వ్యక్తులకు ప్రామాణిక మినహాయింపును ఇప్పటికే రూ. 75,000కి పెంచారు, ఇది జీతం పొందే తరగతికి ప్రత్యక్ష ఉపశమనం అందిస్తుంది.

**ఏప్రిల్ 1 నుండి..**

బడ్జెట్ 2026తో పాటు వచ్చే అవకాశం ఉన్న ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. ఆదాయపు పన్ను చట్టం 2025, ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానుంది. ఇది దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానాన్ని భర్తీ చేయనుంది.

# 500 కి.మీ కంటే ఎక్కువ రేంజ్.. టయోటా నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు!




క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈ ఫీచర్స్?తో వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే.. టయోటా అర్బన్ క్రూయిజర్ జుం భారతదేశంలో జనవరి 19, 2026 నుండి అందుబాటులోకి రానుంది. ఇది టయోటా సిగ్నేచర్ స్టైలింగ్?ను ప్రతిబింబించేలా కొన్ని కాస్మెటిక్ మార్పులతో రీబ్యాడ్జ్ చేసిన మారుతి సుజుకి ఇ విటారా. ఇది మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ ూఖుం విభాగంలో మహీంద్రా దీజు 6, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, లతో నేరుగా పోటీపడుతుంది. రాబోయే రోజుల్లో ధరలు ప్రకటించనున్నప్పటికీ, ఎలక్ట్రిక్ వాహనం బేస్ వేరియంట్ ధర దాదాపు రూ.21 లక్షలు, టాప్ వేరియంట్ ధర దాదాపు రూ.26 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉంటుందని అంచనా. అధికారిక పవర్?ట్రెయిన్ స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ఇతర వివరాలు ప్రస్తుతం రహస్యంగా ఉన్నాయి. అయితే కొత్త టయోటా ఎలక్ట్రిక్ ూఖుం వ-ఎఝుతీఖు లాగానే 49ఎఔష్త్ర, 61ఎఔష్త్ర బ్యాటరీ ప్యాక్?లను ఉపయోగించే అవకాశం ఉంది. రెండు బ్యాటరీలు ఫ్రంట్-యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో జత చేస్తుంది. చిన్న బ్యాటరీ ప్యాక్ గరిష్టంగా 144 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. పెద్దది 174 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. టయోటా అర్బన్ క్రూయిజర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500ఎఎ కంటే ఎక్కువ డ్రైవింగ్ రేంజ్?ను అందిస్తుందని భావిస్తున్నారు.

**అద్భుతమైన డిజైన్:**

కొత్త టయోటా ఎలక్ట్రిక్ ూఖుంలో ఐ=ాలతో కూడిన హెడ్?లైట్లు, మధ్యలో టయోటా సిగ్నేచర్ బ్యాడ్జ్?తో కూడిన మందపాటి నలుపు ట్రిమ్ ఉంటుందని తాజా టీజర్ ధృవీకరిస్తుంది. చివరి వేరియంట్ గత సంవత్సరం ఇండియా మొబిలిటీ షోలో ప్రదర్శించిన దాదాపు పూర్తి మోడల్?ను పోలి ఉంటుంది.

**కారులో శక్తివంతమైన ఫీచర్లు :**

క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ జుం ఈ ఫీచర్స్?తోచవతీతీచ వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే, ఇన్ఫినిటీ సౌండ్ సిస్టమ్, వైర్?లెస్ ఫోన్ ఛార్జర్, గ్లాస్ రూఫ్, లెవల్ 2 ఏడు ఎయిర్?బ్యాగులు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, బ్లైండ్?స్పాట్ మానిటర్?తో కూడిన 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్?తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్.

# బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందనున్నట్లు కొన్ని నెలల క్రితం అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. పుష్ప-2 తర్వాత బన్నీ, వంగా కాంబోలో మూవీ వస్తుందంటూ ప్రముఖ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ప్రకటించింది. దీంతో అటు సినీ ప్రియులు.. ఇటు ఇద్దరి అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. సందీప్ రా& ఇంటెన్స్ మేకింగ్ కు బన్నీ యాక్టింగ్ పెర్ఫెక్ట్ సెట్ అవుతుందని అంతా సంబరపడిపోయారు. కానీ ఆ సినిమాపై అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాకపోవడం గమనార్హం. చెప్పాలంటే.. చాలా మంది ఆ మూవీ అనౌన్స్మెంట్ వచ్చిందన్న విషయమే మర్చిపోయారు. అయితే బన్నీ.. కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో వర్క్ చేయనున్నట్లు రీసెంట్ గా ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ప్రస్తుతం తమిళ డైరెక్టర్ అట్లీతో పని చేస్తున్న అల్లు అర్జున్.. ఆ తర్వాత లోకేష్ తో మూవీ చేయనున్నారు. దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు. అసలు ఆ సినిమా ఉందో లేదా కూడా ఎలాంటి క్లారిటీ లేదని అంటున్నారు. ఒకవేళ ఉంటే.. అదేదో మరోసారి క్లారిటీ ఇస్తే బెటర్ అని అంతా అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడు అల్లు అర్జున్.. అట్లీ దర్శకత్వం వహిస్తున్న మూవీ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఈ ఏడాది అక్టోబరు వరకు ఆ మూవీ చిత్రీకరణ జరగనున్నట్లు తెలుస్తోంది. అది కంప్లీట్ అయ్యాక.. లోకేష్ కనగరాజ్ తీయనున్న సినిమా సెట్స్ లోకి అల్లు అర్జున్ ఎంట్రీ ఇవ్వనున్నారట. ఆ సినిమా షూటింగ్ వచ్చే ఏడాదికి పూర్తి అవ్వనుందని అర్థమవుతోంది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఆ రెండు కాకుండా.. అల్లు అర్జున్ లైనప్ లో త్రివిక్రమ్ తో ఓ మూవీ కూడా ఉంది. అది పక్కన పెట్టారని వార్తలు వస్తున్నా.. ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు ఆ సినిమా డ్రాప్ అయిందని చెబుతుంటే, మరికొందరు మాత్రం చర్చల దశలోనే ఉందని అంటున్నారు. ఒక వేళ ఆ మూవీ కూడా ఉంటే.. అల్లు అర్జున్ మరో రెండు మూడేళ్ల వరకు చాలా బిజీగా ఉండనున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో యానిమల్ అయిన వెంటనే స్పిరిట్ మూవీ కోసం వర్క్ చేయడం మొదలుపెట్టారు సందీప్ రెడ్డి వంగా. ఇప్పుడు షూటింగ్ ను జరుపుతున్న ఆయన.. ఆ తర్వాత యానిమల్ పార్క్ పై ఫోకస్ చేయనున్నారని తెలుస్తోంది. అనంతరం మహేష్ బాబు లేదా రామ్ చరణ్ తో సినిమా చేయొచ్చని టాక్ వినిపిస్తోంది. దీంతో సందీప్ కూడా కొన్నాళ్లపాటు బిజీనే. మరి బన్నీ, వంగా మూవీ ఫ్యూచర్ లో ఉంటుందో లేదో వేచి చూడాలి.

**దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు.**

# నటిపై పరువునష్టం దావా..
# ఏకంగా రూ.100 కోట్ల షాక్!

టీమిండియా టీ20 కెప్టెన్, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పై నటి ఖుషీ ముఖర్జీ గతంలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఓ మీడియా ఈవెంట్ లో మాట్లాడిన ఖుషీ, సూర్యకుమార్ యాదవ్ గతంలో తనకు తరచూ మెసేజ్ లు చేసేవాడని చెప్పడంతో క్రికెట్ అభిమానులు అంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై రెస్పాండ్ అయిన ముంబైకి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఫైజాన్ అన్సారీ.. నటి ఖుషీ ముఖర్జీపై పరువు నష్టం దావా వేశారు. జనవరి 13న ఘాజీపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫైజాన్, రూ.100 కోట్లకు పరువు నష్టం కేసు నమోదు చేయాలని కోరారు. అంతే కాదు.. కేసు నమోదు కోసం ఆయన ముంబై నుంచి స్వయంగా ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ కు వెళ్లడం గమనార్హం. చాశ్రీంశీ =ఘుం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? ఫైజాన్ అన్సారీ మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ లెవెల్ లో దేశానికి కీర్తి తెస్తున్న ఓ క్రికెటర్ ఇమేజ్ ను దెబ్బతీసేలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. పబ్లిసిటీ కోసం, సోషల్ మీడియా ఫాలోయింగ్ పెంచుకోవడం కోసం సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై ఆరోపణలు చేయడం ఫ్యాషన్ గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖుషీపై కఠినమైన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఇప్పటికే తన కామెంట్స్ పై ఖుషీ ముఖర్జీ రెస్పాండ్ అయ్యారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు. "సూర్యకుమార్ యాదవ్ తో నా మధ్య ఏమీ లేదు. మేం కేవలం స్నేహితులం మాత్రమే. ఒక సందర్భంలో అతడు మ్యాచ్ ఓడిపోయినప్పుడు బాధపడ్డాడు. అప్పుడు ఫ్రెండ్లీగా మెసేజ్ లు చేసుకున్నాం. అంతకు మించి ఏ సంబంధం లేదు" అని ఖుషీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. చాశ్రీంశీ =ఘుం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! తనను ఎవరితోనైనా లింక్ చేసి మాట్లాడటం తనకు అస్సలు నచ్చదని ఆమె పేర్కొన్నారు. "నేను ఏ క్రికెటర్ తోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదు. సూర్య నాకు మంచి స్నేహితుడు మాత్రమే" అంటూ చెప్పుకొచ్చారు. కానీ నెటిజన్లలో చాలామంది ఈ వివరణను కూడా పబ్లిసిటీ స్టంట్ గా భావించారు. మొత్తానికి ఒక్క కామెంట్ తో మొదలైన వ్యవహారం ఇప్పుడు చట్టపరమైన వివాదంగా మారింది. దీంతో ఇప్పుడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. చాశ్రీంశీ =ఘుం - సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ఇక ఖుషీ ముఖర్జీ విషయానికొస్తే,. కోల్ కతాలో జన్మించిన ఆమె ఎంటీవీ ప్రసారం చేసిన స్ప్లిట్స్ విల్లా రియాలిటీ షో ద్వారా గుర్తింపు తెచ్చుకుంది. లవ్ స్కూల్ 3లో కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. బాలీవుడ్ తో పాటు తెలుగు సినిమాల్లో కూడా ఖుషీ నటించారు. హార్ట్ ఎటాక్, దొంగ ప్రేమ, గుర్రం పాపిరెడ్డి, శృంగారం, మారియో వంటి చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం వివిధ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు సూర్య కామెంట్స్ వ్యవహారంలో ఊహించని షాక్ తగిలిందనే చెప్పాలి.



# ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్!

సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ.. తన పాత్రలకు జీవం పోస్తూ మరింత పాపులారిటీ సొంతం చేసుకున్నారు శివాజీ. ఒకప్పుడు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈయన.. సెకండ్ ఇన్నింగ్స్ లో విలన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. ముఖ్యంగా రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగులో కంటెస్టెంట్ గా పాల్గొని తన మంచి మనసుతో అందరి హృదయాలను దోచుకున్నారు.. అలాంటి ఈయన ప్రస్తుతం వరుస సినిమాలలో విలన్ పాత్రలు పోషిస్తూ ఆకట్టుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా గత ఏడాది ఒక సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లు పెద్ద దుమారమే సృష్టించాయి. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ముఖ్యంగా ఈ వివాదంలోకి అనసూయ , చిన్మయి, నాగబాబు లాంటి సెలబ్రిటీలు కూడా వచ్చి చేరారు. మహిళ కమిషన్ కూడా రంగంలోకి దిగి ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు శివాజీ స్పందించి క్షమాపణలు చెప్పక తప్పలేదు. అయితే ఇప్పుడు తాజాగా శివాజీ చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నటుడు హర్షవర్ధన్ కీలక కామెంట్లు చేశారు. శివాజీ చేసిన మాటలలో ఉద్దేశం సరైనదే కానీ ఆయన మాట్లాడిన తీరు సరిగా లేకపోవడం వల్ల ఈ విమర్శలు వచ్చాయి అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్షవర్ధన్.. స్వేచ్ఛలో దుస్తులు భాగం కావాలి కానీ దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదని చెప్పుకొచ్చారు. పైగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లకు ఉదాహరించి కూడా ఆయన క్లారిటీగా చెప్పారు. దొంగల మనసు మార్చడం కంటే నా ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. ఎందుకంటే అది నా చేతిలో ఉన్న పని. కాబట్టి నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ దొంగల్లారా మీరు ఒకసారి ఆలోచించండి.నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్ళ పై మీరు దాడి చేయకండి అని దొంగలకు మనం ఎలా చెప్పగలం.. గత కొన్ని రోజులుగా సాగుతున్న ఈ అంశంపై కూడా ఆలోచిస్తే ఒక విషయం నాకు అర్థం అవుతుంది సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ముఖ్యంగా రెండు టాపిక్లను ఎప్పుడూ కూడా కలిపి చూడకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దాని మీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి మాట్లాడితే వాటిపైనే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడే తీరు సరిగా లేకపోతే వాళ్లు శివాజీ , అనసూయలు అవుతారు. అందుకే ఉద్దేశం సరైనదే అయినా..ఆయన మాట్లాడిన తీరు మాత్రమే తప్పు అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు హర్షవర్ధన్. మొత్తానికైతే మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు.. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని ఉపయోగించకూడదు అని.. ముఖ్యంగా మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి మన డ్రెస్సింగ్ కూడా ఉంటుంది. దుస్తులు ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి కాబట్టి ఈ విషయంపై మాట్లాడాల్సిన అవసరం అంతకంటే లేదు అని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు.




# సూపర్ స్టార్ డాటర్ అయినా రిజెక్ట్ చేశారట!

**స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు.**



ఎంత స్టార్ వారసులైనా టాలెంట్, అదృష్టం లేకపోతే రాణించడం కష్టం. ఇదే విషయం చాలా మంది నటవారసుల విషయంలో నిజమైంది. అయితే స్టార్ వారసులకు తిరస్కారం ఎదురైతే వారి బాధని వర్ణించలేం. ఇదే పరిస్థితిని బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ వారసురాలు సుహానా ఖాన్ ఎదుర్కొందట. ఆ టైమ్‌లో ఆ మాటలకు కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురైందట. ఈ విషయాన్ని తాజాగా బయటపెట్టింది. తొలి నాళ్లలో తండ్రి బాటలో నటిగా మారాలని, ఎంతో పేరు తెచ్చుకోవాలని ఆశపడిందట. చాశ్రీంశీ =ఘుం - నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! అయితే తాను స్కూల్ డేస్‌లో ఎదుర్కొన్న అవమానం కారణంగా తనకు నటనపై ఆసక్తి పోయిందని, నటనకు దూరంగా ఉండాలని అప్పట్లో నిర్ణయించుకున్నానని చెబుతోంది సుహానా ఖాన్. ఓ బాలీవుడ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించిన సుహానా స్కూల్ డేస్‌లో తాను ఎదుర్కోన్న అవమానకరమైన సందర్భాన్ని వెల్లడించింది. నటన అంటే ఆసక్తి నుంచి అయిష్టతకు, ఆ తరువాత అత్యంత ప్రేమ భావన వరకు తన చుట్టూ జరిగిన ఆసక్తికరమైన ఓ సంఘటనని పంచుకుంది. చాశ్రీంశీ =ఘుం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అయితే బోర్డింగ్ స్కూల్‌కు మారాక నాకు నటన అంటే ఇష్టం పెరగడం మొదలైంది. అక్కడ వేసే స్టేజ్ షోలలో ప్రధాన పాత్ర పోషించాలనే కోరికతో ఒక నాటకం కోసం ఆడిషన్‌కు వెళ్లాను. ఎంతో ఆశగా వెళ్లిన నాకు తీవ్ర నిరాశ ఎదురైంది. నన్ను తిరస్కరించారు. ప్రధాన పాత్ర కోసం వెళ్లిన నన్ను కేవలం కోరస్ కోసం మాత్రమే ఎంపిక చేయడంతో చాలా బాధపడ్డాను. ఆ బాధను భరించలేక గదిలో ఒంటరిగా ఏడ్చాను- అని తెలిపింది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! అయితే ఆ తిరస్కరణ నుంచే నాలో నటన పట్ల మరింత ఇష్టం పెరిగిందని తెలిపింది. అంతే కాకుండా తన కెరీర్ విషయంలో తన తల్లిదండ్రులు బలమైన భూమిక పోషిస్తారని, వారి సూచనలు, సలహాలు పాటిస్తానని తెలిపింది. అంతే కాకుండా సహజమైన నటనకు మాత్రమే తాను ప్రధాన్యత నిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. జోయా అక్తర్ రూపొందించిన -ది ఆర్చీస్-తో నటిగా కెరీర్ ప్రారంభించిన సుహానా ప్రస్తుతం తండ్రి షారుక్ ఖాన్ నటిస్తున్న -కింగ్- మూవీలోని ఓ కీలక పాత్రలో కనిపించబోతోంది. సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీకి గౌరీ ఖాన్ ప్రొడ్యూసర్. దీపిక పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, రాణీముఖర్జీ, అర్షద్ వర్సీ, జాకీష్రాఫ్, రాఘవ్ జుయల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతో సుహానా ఖాన్ కెరీర్ కూడా కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.





# వెంకీ మామ సూపర్ హిట్..కింగ్ అట్టర్ ఫ్లాప్!

సంక్రాంతి సమరం అంటే టాలీవుడ్ సీనియర్ స్టార్ల దగ్గరి నుంచి క్రేజీ యంగ్ హీరోల వరకు పోటీపడేందుకు రెడీ అయిపోతుంటారు. ఆ సెంటిమెంట్‌తో ఈ సంక్రాంతికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి పోటీకి దిగారు. మొత్తం నలుగురు పోటీపడితే ఇందులో ముగ్గురు మాత్రమే విజయం సాధించడం తెలిసిందే. ఇందులో మెగాస్టార్ చిరంజీవి నటించిన -మన శంకరవరప్రసాద్ గారు- గురించి ఇప్పుడు అంతా ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! చిరు చాలా రోజుల తరువాత తన మార్కు టైమింగ్‌తో నటించడం.. సినిమాలోని ప్రతి సన్నివేశం కామెడీ పంచ్‌లతో నిండిపోవడం.. చిరు తనదైన టైమింగ్‌తో ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ప్రత్యేకత ఏర్పడింది. అంతే కాకుండా ఇందులో వెంకీ మామ కీలక గెస్ట్ రోల్‌లో కనిపించడం, చిరు, వెంకీల మధ్య వచ్చే సన్నివేశాలు కూడా చాలా ఫన్నీగా ఉండటంతో ఇద్దరి ఫ్యాన్స్ ఈ మూవీని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకీ మామ గెస్ట్ రోల్ చేసిన మూవీస్‌పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? వెంకీ గెస్ట్ రోల్, సపోర్టింగ్ రోల్స్‌లో నటించిన సినిమాలు చాలా వరకు సూపర్ హిట్ అయ్యాయి. కానీ కింగ్ నాగార్జున గెస్ట్, అండ్ సపోర్టింగ్ రోల్స్ చేసిన సినిమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అంటున్నారు. వెంకీ గెస్ట్ రోల్‌లో నటించిన ప్రేమమ్, ఓరి దేవుడా, ఇప్పుడు -మన శంకరవరప్రసాద్‌గారు- సూపర్ హిట్‌లుగా నిలిచాయని, కింగ్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆ స్థాయి సక్సెస్‌లని సొంతం చేసుకోలేకపోయాయని కామెంట్‌లు చేస్తున్నారు. నాగార్జున నందిగా నటించిన -బ్రహ్మాస్త్ర- ఫ్లాప్ అయిందని చెబుతున్నారు. చాశ్రీంశీ =ఘుం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఇక ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన -కుబేర-లో నాగ్ దీపక్ తేజ్ అనే సీబీఐ ఆఫీసర్‌గా నటించిన విషయం తెలిసిందే. సినిమాకు భారీ అప్లాజ్ వచ్చినా మేకర్స్‌కి మాత్రం ఎలాంటి లాభాల్ని అందించలేకపోయింది. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన -కూలీ- మూవీలో సిమోన్ గ్జావియర్‌గా కరుడు గట్టిన విలన్‌గా నటించినా ఫలితం లేకుండా పోయిందని, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఫ్లాప్‌గా నిలిచి షాక్ ఇచ్చిందని వాపోతున్నారు. సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? అదే సమయంలో వెంకీ మామ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లుగా నిలిచి భారీ వసూళ్లని రాబడుతున్నాయని, రీసెంట్‌గా వెంకటేష్ ఎక్స్‌టెండెడ్ కామియో చేసిన -మన శంకరవరప్రసాద్ గారు- సూపర్ హిట్‌గా నిలిచి రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతోందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కింగ్ ప్రయోగాల పేరుతో ఫ్లాప్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా ట్రెండ్ సెట్టర్ స్టోరీలకు ఓకే చెబితే మంచి సక్సెస్‌లు వరిస్తాయని, ఇకపై స్టార్ కాస్ట్, రెమ్యూనరేషన్‌లకు ఇంపార్టెన్స్ ఇవ్వకుండా మంచి కథలకు, పాత్రలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా?

**సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని,**

**అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు.**

ఈ మధ్య సినిమాల్లో తప్పదు అంటే తప్ప పాటల్ని భాగం చేయడం లేదు. సినిమా ఫ్లో కు పాటలు పంటి కింద రాయిలా మారుతున్నాయని భావించి వీలైనన్ని తక్కువ సాంగ్స్ తోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అందులో భాగంగానే షూటింగ్ కూడా చేసిన సాంగ్స్ ను మేకర్స్ ఎడిటింగ్ లో సినిమా నుంచి తీసేస్తున్నారు. ఈ మధ్య చాలా సినిమాలు ఈ రూట్ లోనే వెళ్తున్నాయి. సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు. కానీ త్వరలో రాబోతున్న ఓ బాలీవుడ్ సినిమాలో ఏకంగా ఒకటికి తొమ్మిది పాటలుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. జనవరిలో రిలీజ్ కానున్న అతి పెద్ద సినిమాల్లో బోర్డర్2 కూడా ఒకటి. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! రిపబ్లిక్ డే సందర్భంగా బోర్డర్2 రిలీజ్ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన బోర్డర్2 రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజవుతోంది. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా వస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్ లో ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఆల్బమ్ ను రిలీజ్ చేశారు. బోర్డర్2 ఆల్బమ్ రన్ టైమ్ మొత్తం 50 నిమిషాలకు పైగానే ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. బోర్డర్2లో 9 పాటలు సినిమాలో 9 పాటలుండటం సోషల్ మీడియాలో పెద్ద డిస్కషన్ గా మారింది. అయితే బోర్డర్2 ఆల్బమ్ పై ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ 9 పాటల్లో కొన్ని బావున్నాయని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు యావరేజ్ అని, ఇంకొందరు బోర్డర్2 లాంటి భారీ సినిమాకు ఇంకా మంచి మ్యూజిక్ ఉంటే బావుండేదని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? పాటలకే 50 నిమిషాలు బోర్డర్2 సినిమా 3 గంటల 20 నిమిషాలుండని ఇన్ సైడ్ టాక్. ఈ రన్ టైమ్ లో సుమారు 50 నిమిషాలు పాటలకే పోతే మిగిలిన రన్ టైమ్ సినిమాకు సరిపోతుందా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆడియన్స్ బోర్డర్2 ఆల్బమ్ లోని సాంగ్స్ కు ఎమోషనల్ గా కనెక్ట్ అయితే ఆ ఎమోషనే వారికి సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ మ్యూజిక్ ఎలాంటి ఇంపాక్ట్ చేయలేకపోతే త్వరలో రానున్న ట్రైలర్ పైనే ఆ భారం కూడా పడనుంది. ఏదేమైనా ఏకంగా 9 పాటలున్నాయని రివీల్ అవడంతో బోర్డర్2 వార్తల్లోకెక్కి ఊహించని విధంగా వార్తల్లో నిలిచింది.




printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com